

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 195 శుక్రవారం 26- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## ఈ ఎన్నికల్లో మోదీ గెలిస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తాడు



**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:**

లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గెలిస్తే రిజర్వేషన్లు ఎత్తి వేస్తారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిఆరోపించారు. నెహ్రు, అంబేద్కర్ రిజర్వేషన్లు తీసుకొస్తే మోదీ తీసివేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలుస్తామని మోదీ అంటున్నారని గెలిచి ఏం చేస్తారని ప్రశ్నించారు. గురువారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీలోని నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతామని తమపై ఒత్తిడి తీసుకువస్తున్నారని అన్నారు.పార్టీలో చేరుతామని ఏఐసీసీకి పలువురు నేతలు లేఖలు రాస్తున్నారని చెప్పుకొచ్చారు. 2 రోజుల్లో గాంధీ భవన్‌లో భారీగా చేరికలు ఉంటాయన్నారు. ఎవరు వచ్చి పార్టీలో చేరుతామన్న కండీషన్‌తో చేర్చుకుంటామని తెలిపారు. తెలంగాణలో త్వరలో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే సభలు ఉంటాయని స్పష్టం చేశారు. మే1వ తేదీ నుంచి తాను ప్రచారంలో పాల్గొంటానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేస్తారని స్పష్టం చేశారు.మోదీ ఏడాదికి ఇస్తానని చెప్పిన 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలు తీసుకురావడంతో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ 4వేల కిలో మీటర్లు భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్ర చేపట్టారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం చేసిన నయవంచనను కాంగ్రెస్ ఛార్జ్‌షీట్ రూపంలో విడుదల చేసిందని జగ్గారెడ్డి అన్నారు.



# కమలదళంలో.. కలవరం

- ▶▶ తొలి దశలో పోలింగ్ తగ్గడంతో బెంబేలు
- ▶▶ మళ్లీ తెర పైకి 'మతం' కార్డు మోడీ విద్వేష ప్రసంగానికి ప్రేరణ అదే

**జై భీమ్ డెస్క్ న్యూఢిల్లీ :**

రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ముస్లిం మైనారి టీలపై విషం చిమ్మడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ డమేనని ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పరిశీలకులు ముక్తకంఠంతో చెబుతు న్నారు. 2006 డిసెంబర్ 9న జాతీ యాభివృద్ధి మండలి సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన ప్రకటనను సైతం మోడీ వక్రీకరిం చారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 (3)ని కూడా ఆయన తన బన్స్వారా ర్యాలీలో ఉల్లంఘించారు. సార్వత్రిక ఎన్నికలలో 400 స్థానాలు గెలుచుకుంటామని బీజేపీ బీరాలు పలుకుతున్న విషయం తెలిసిందే. ప్రజల మద్దతు తమకు అంతగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీ ముస్లిం వ్యతిరేక వైఖరిని అనుసరించాల్సిన అగత్యం ఏమొచ్చింది? ప్రజల మధ్య మతపరమైన విభజనను తీసుకు రావాల్సిన అవసరం ఏమొచ్చింది? విద్వేష ప్రసంగాలతో రాజకీయ వాతావరణాన్ని ఎందుకు కలుషితం చేస్తున్నారు? రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాలలో ఈ నెల 19న తొలి దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. బీజేపీకి కంచుకోటలుగా భావిస్తున్న స్థానాలలో 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి తక్కువ పోలింగ్ నమోదు కావడం కమలదళాన్ని కలవరపెడు తోంది. ఉదాహరణకు రాజస్థాన్‌లో ఈ నెల 19న 58 శాతం పోలింగ్ జరిగింది. 2019 ఎన్నికలలో ఈ రాష్ట్రంలోని మొత్తం 25 స్థానాలనూ బీజేపీయే గెలుచుకుంది. ఆ ఏడాది 63.71 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ తక్కువగా జరగడంతో కంగుతిన్న బీజేపీ, మరోసారి హిందూత్వ అజెండాను బయటికి తీసింది. ప్రధాని ప్రసంగంలో అది కన్పించింది కూడా.బీజేపీ నేతలు హిందూత్వ కార్డును ప్రయోగిస్తు న్నప్పటికీ 2019లో మాదిరిగా ఫలితాలు ఏకపక్షం కాబోవని పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. బన్స్వారాలో భారత్ ఆదివాసీ పార్టీ (బీఏపీ)కి కాంగ్రెస్ మద్దతు ఇస్తోంది. ఆ పార్టీ సభలు, ర్యాలీలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. బీఏపీ తరఫున ఛౌరాసీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ రోట్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుండి వలస వచ్చిన మహేంద్రజిత్ సింగ్ మాల్వియాను బీజేపీ అభ్యర్థిగా నిలిపింది. అయితే రోట్‌కే ప్రజాదరణ అధికంగా లభిస్తోంది.బ్యాంక్ ఖాతాల స్తంభన, ఈడీ దాడులు, పార్టీ నుండి వలసలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తోంది. మోడీ పాలనపై ఆ పార్టీ నేతలు గణాంకాలతో సహా విరుచుకుపడుతున్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, కరోనా సమయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా విధించిన లాక్‌డౌన్, నత్తనడకన సాగిన కోవిడ్ సహాయ కార్యక్రమాలు వంటి పరిణామాలు భారతీయ కుటుంబాలను అత్యధిక అప్పుల ఊబిలోకి (జీడీపీలో 40 శాతం) నెట్టాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. నికర పొదుపు కనిష్ట స్థాయికి (జీడీపీలో 5 శాతం) పడిపోయిందని తెలిపారు.

అనేక మంది తమ వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకులలో తాకట్టు పెట్టి కుటుంబాలను గడుపుకోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వహణాలోపం కారణంగా ఒక్క కోవిడ్ సమయంలోనే భారతీయ మహిళలు రూ.60,000 కోట్ల విలువైన బంగారాన్ని బ్యాంకులలో కుదవ పెట్టారని ఆయన గుర్తు చేశారు. వారు ఆ అప్పులు తీర్చలేకపోవడంతో తాకట్టు బంగారాన్ని బ్యాంకులు, వడ్డీ వ్యాపారులు వేలం వేశారని, అందుకోసం పత్రికలలో పూర్తి పేజీ ప్రకటనలు ఇచ్చారని జైరాం రమేష్ చెప్పారు.

## పసుపు బోర్డును తీసుకొచ్చే బాధ్యత నాది

**నిజామాబాద్, జై భీమ్ న్యూస్:**



పసుపు బోర్డుపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. పసుపు బోర్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు వస్తదని.. నరేంద్ర మోదీ వచ్చి ఇందూరు గడ్డపై చెప్పిపోయారని అన్నారు. దీన్ని నిజామాబాద్ తీసుకొచ్చే బాధ్యత తనది అని ఎంపీ స్పష్టం చేశారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ మైదానంలో బీజేపీ సభలో అర్వింద్ మాట్లాడుతూ..జిల్లాను వేల కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని.. కొత్త రైల్వే లైన్లు తెచ్చుకున్నామన్నారు. రానున్న కాలంలో మరిన్ని రైల్వే లైన్లు తెస్తామని హామీ ఇచ్చారు. జక్రాన్ పల్లి ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం చేస్తామని.. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సహకరించడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎన్ఆర్ఐల మీద దొంగ ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అని.. కానీ ఒక్కసారి కూడా ఈ జిల్లాకు రాలేదని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తా అని అన్నారని... సీఎం సెప్టెంబర్ 17లోపు అంటే... వారే వేసిన కమిటీ మాత్రం డిసెంబర్‌లో అంటుందని 2లో..

## యాదాద్రికి పర్యావరణ అనుమతులు

- విద్యుత్ ఉత్పాదనకు ప్రభుత్వం కృషి.
- పెనుసవాల్లతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం.
- అప్పుల రాష్ట్రాన్ని ఆదర్శవంతం వైపు తీసుకెళ్తున్నాం.
- కరెంటు కష్టాలను త్వరలోనే అధిగమిస్తున్నాం.
- కుంటి సాగుదారుల మాటలను ప్రజలు కట్టిపెట్టాలి.
- రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.



**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:**

విద్యుత్ ఉత్పాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిగత పాలకుల వైఫల్యాలను సవరించే దిశగా ప్రయత్నాలు బాధ్యతలు చేపట్టిన నాటినుంచే యాదాద్రిపై ఉప ముఖ్యమంత్రి దృష్టి.త్వరితగతిని నిర్మాణానికి కృషి యాదాద్రికి పర్యావరణ అనుమతులకై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక కృషి.నల్లగొండ జిల్లా దామరచర్ల వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి 2017లోనే పర్యావరణ అనుమతులు మంజూరు అయ్యాయి. 50శాతం విదేశీ బొగ్గు, 50శాతం స్వదేశీ బొగ్గుతో దామరచర్లలో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని 2017 జూన్ 15న నాటి ప్రభుత్వం కేంద్ర నుంచి పర్యావరణ అనుమతులు సాధించింది. అయితే అనుమతులకు విరుద్ధంగా అంటే.. నూరు శాతం స్వదేశీ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తికి ఏర్పాటు చేసింది. మార్చిన టెక్నాలజీతో పర్యావరణం దెబ్బతింటుందని స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశాయి. టెక్నాలజీకి అనుగుణంగా అనుమతులు పొందాలని 2022 సెప్టెంబర్ 30న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించి, అనుమతులు నిలిపేసింది. 2023 డిసెంబర్ 6 వరకు అధికారంలో ఉన్న గత పాలకులు పర్యావరణ అనుమతులు సాధించేందు కు ఎలాంటి చొరవ చూపలేదు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారం చేపట్టడం.. విద్యుత్ శాఖమంత్రిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బాధ్యతలు తీసుకోవడంతో పరిస్థితుల్లో మార్పు 2లో..

## ఆరు గ్యారెంటీలు అమలు చేయ్..

**మెదక్ జిల్లా, జై భీమ్ న్యూస్:**



బాండు పేపర్‌కు జర ఇజ్జత్, విలువ ఉండే.. కాంగ్రెసోళ్లు ఆరు గ్యారెంటీలు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తర్వాత దాని ఇజ్జత్ కూడా పోయింది. పరువు తీశారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి మొదట ఆరు గ్యారెంటీలు అమలు చేయ్. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు రేవంత్‌కు లేదు. హల్దీ వాగుపై చెక్ డ్యాంలు కట్టినందుకే మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో ఒక్క ఎకర కూడా ఎండలేదు. పంటలు పండాయి. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు మూడు మెడికల్ కాలేజీలు కేసీఆర్ మంజూరు చేశారు. రూ. 100 కోట్లు ఖర్చు పెట్టి మెదక్‌కు రైల్వే లైన్ తెచ్చిండు. కలెక్టరేట్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు నాలుగు లేన్ల దారి వేసింది కేసీఆర్. నువ్వు ఏం చేశావ్.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చావు. బాండ్ పేపర్‌కు జర ఇజ్జత్, విలువ ఉండే. కాంగ్రెసోళ్లు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తర్వాత దాని ఇజ్జత్ కూడా పోయింది. పరువు తీశారు. బాండ్ పేపర్ రాజకీయాలు నడవవు అని కొత్త డ్రామా 2లో

# యాదాద్రికి పర్యావరణ అనుమతులు

మొదటిపేజీ తరువాయి

కనిపించడం మొదలైంది. ప్రమాణ స్వీకారం చేసిన నాటినుంచి యాదాద్రిపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా థర్మల్ ప్రాజెక్టు వాస్తవ పరిస్థితి, నిర్మాణ వ్యయం, కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇలా అన్ని అంశాలపై క్షుణ్ణంగా మూడునాలుగుసార్లు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క పట్టు పట్టి. మారిన టెక్నాలజీకి అనుగుణంగా అనుమతులు సాధించేందుకు మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచించిన షరతులు అన్నిటిని పూర్తిచేసి రెండు నెలల కాలంలోనే అనుమతులు సాధించారు. ఫలితంగా 2025 ఫిబ్రవరి నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అడ్డంకులు తొలగిపోయాయి. యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణ వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు గత ఫిబ్రవరిలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు దామరచెర్ల వెళ్లారు. ప్లాంట్ పనులు, బొగ్గు తరలించేందుక రైల్వే ట్రాక్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన విషయం విదితమే.తాజాగా యాదాద్రికి గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు మంజూరు కావడంతో విద్యుత్ ఉత్పత్తికి తెలంగాణ జెన్ కో సన్నాహకాలు చేస్తోంది. మొదటి రెండు యూనిట్లలో మొత్తంగా 1600 మెగావాట్ల విద్యు త్ ను జెన్ కో ఉత్పత్తి చేయనుంది.ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టిని సారించింది. యాదాద్రికి పర్యావరణ అనుమతులను కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందని విద్యుత్‌రంగ నిపుణులు, మేధావులు పేర్కొంటున్నారు.

# పసుపు బోర్డును తీసుకొచ్చే బాధ్యత నాది

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అబద్ధపు హామీలను దేవుళ్లపై ఒట్టేసి చెప్తున్నార న్నారు. టోపీ పెట్టి అల్లాపై ఒట్టేసి చెప్పండి చూద్దామని అన్నారు. ఇస్లామిక్ దేశాల్లో మందిరాలు కడుతున్నారని... అది అసలైన సెక్యులరిజమని తెలిపారు. ముస్లింలకు హిందువుల సంపదదోచి పెడతారట.. వారి మేనిఫెస్టోలోనే ముస్లింలకు అనుకూలంగా హామీలు ఇచ్చారు అంటూ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా అర్వింద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, నాయకులు లక్ష్మణ్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ గుప్తా, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయ్..

మొదటిపేజీ తరువాయి

మొదలు పెట్టిండు. ఎక్కడ పోతే అక్కడ ఆ దేవుడిపై ఒట్టు వేయడం ప్రారంభించాడు. చివరకు దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారు. నువ్వు దేవుడి మీద ఒట్టు, నీ మీద నీవు ఒట్టు పెట్టుకున్న.. తెలంగాణ ప్రజలు నమ్మరు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీజేపీ అభ్యర్థి మాట నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకి నట్టే. ఎందుకంటే దుబ్బాకలో ఆడిన అబద్దాలే మళ్లీ ఆడుతు న్నాడు. నయా నాటకాలు ఆడుతు న్నాడు. రైతులకు, దళితులకు, బీసీలకు మేలు చేయలేదు. అన్ని ధరలు పెంచా రు. ధరలు పెంచిన బీజేపీకి ఎందుకు ఓటేయాలి. మతాన్ని పెట్టుకుని రాజ కీయం చేస్తుంది బీజేపీ. పేదల గురించి ఆలోచిం చడం లేదు. బీఆర్ఎస్ గెలుపు ఆరు గ్యారెంటీల అమలకు మలుపు అయి తది. మనం గెలిస్తేనే కాంగ్రెస్ మెడలు వంచి ఆరు గ్యారెంటీల ను అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# కేసీఆర్‌ను విచారిస్తాం..

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం బ్యారేజీల అవకతవకలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం తదితర విషయాలపై విచారించడానికి జస్టిస్ చంద్ర గోష్ కమిషన్‌ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన విషయం తెలిసిందే. గురువార నుంచి జస్టిస్ చంద్ర ఘోష్ విచారణను ప్రారంభించారు. ఈ విచారణలో పలు కీలక అంశాలను దృష్టిలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియాతో జస్టిస్ చంద్ర ఘోష్ చిట్‌చాట్ చేశారు. మీడియాతో పలు కీలక విషయాలను పంచుకున్నారు. అవసరం అయితే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పిలిచి కాళేశ్వరం ప్రాజెక్టుపై తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. రెండు, మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రజల నుంచి కూడా అభిప్రాయ సేకరణ చేస్తామని తెలిపారు. విచారణలో నిపుణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టులను కూడా దృష్టిలోకి తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీర్లతో త్వరలోనే భేటీ అవుతామని.. ఎన్డీఎస్ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామని స్పష్టం చేశారు. టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. తాను స్వతహాగా ఇంజనీర్‌ని కాదని.. తనకు అందరి సహాయ సహకారాలు అవసరమని వివరించారు. తాను ముఖాలను చూసి విచారణ చేయనని.. లీగల్ అంశాల ఆధారంగానే విచారణ కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబంధం ఉన్న అందరినీ కలుస్తామని.. తమకు కావాల్సిన సహాయ సహకారాలను తీసుకొని విచారణ చేస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామని.. ఏమైనా ఇబ్బంది అయితే స్టే వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇవ్వాల్సి వస్తే ఇస్తామని స్పష్టం చేశారు. రెండో విడతలో భాగంగా మేడిగడ్డ గ్రౌండ్‌కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామని వివరించారు. ఇప్పటికైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. చాలా విషయాలను తెలుసుకున్నామని అన్నారు.

# గెలుపుని డిసైడ్ చేసేది సోషల్ మీడియానేనా?

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




ఒకప్పుడు ఏదైనా సమాచారం ఉంటే, వాస్తవాలను నిర్ధారించుకోవడానికి టీవీలు, పత్రికలపైనే అంతా ఆధారపడేవారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. టెక్నాలజీ పుణ్యమాని స్మార్ట్‌ఫోన్‌లు, 5జీ వేగంతో ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేశాయి. క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా సమాచారం అందిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా ప్రజల జీవితాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. మెయిన్ స్ట్రీమ్ మీడియా అయిన పత్రికలు, టీవీలకంటే సోషల్ మీడియాపైనే అంతా ఆధారపడుతోంది. సోషల్ మీడియాలో వచ్చినదాన్నే నిజంగా నిశ్చయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లకు పంట పండుతోంది.

ప్రస్తుతం మనదేశంలో పార్లమెంటుకు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. దీంతో అన్ని పార్టీలు ఇప్పుడు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపైనే ఆధారపడుతున్నాయి. ఏ పార్టీ సోషల్ మీడియా విభాగం బలంగా ఉంటే ఆ పార్టీకి అంత విజయావకాశాలు ఉంటాయనే భావన వ్యక్తమవుతోంది. 2014 ఎన్నికల్లోనే సోషల్ మీడియా ప్రభావం మొదలైంది. ఆ ఎన్నికల్లో సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదని అంటున్నారు.

మనదేశంలో 820 మిలియన్ల మంది ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారని అంటున్నారు. ఇందులో దాదాపు సగాని కంటే ఎక్కువ అంటే 442 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని అంటున్నారు. మనదేశంలో 1జీబీ డేటా కేవలం రూ.13 ఖర్చు చేస్తే చాలు. ప్రపంచంలో ఇంటర్నెట్ డేటా అతి తక్కువ ఖర్చుకే అందుతున్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. దీంతో మనదేశంలో ఇంటర్నెట్ వాడుతున్న 820 మిలియన్ల మంది ప్రజలను ఆయా పార్టీలు ప్రభావితం చేస్తున్నాయి. పెద్ద పార్టీల నుంచి చిన్న పార్టీల వరకు ఎక్స్, ఫేస్ బుక్,ఇనస్టాగ్రామ్, యూట్యూబ్,వాట్సాప్, షేర్ చాట్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ఖాతాలను కలిగి ఉంది. ఆయా పార్టీలను, పార్టీల అధినేతలు, ముఖ్య నేతలను మిలియన్ల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు ఫాలో అవుతున్నారు. దీంతో వారిని ఆకట్టుకోవడానికి రీల్స్, షార్ట్‌లు, వీడియోలు, పోస్టుల రూపంలో ఆయా పార్టీలు, నేతలు చేరుతున్నారు. తమ పార్టీల ప్రభుత్వ కార్యకలాపాలను, కార్యక్రమాలను, తమ పథకాలు, ప్రభుత్వ విజయాలను చెప్పుకోవడానికి అన్ని సోషల్ మీడియాపైనే ఆధారపడుతున్నాయి. ఇప్పుడు దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతుంటాయి అన్ని పార్టీలు పోడ్‌కాస్ట్, రీల్స్, షార్ట్‌లు, యూట్యూబ్ వీడియోలు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లతో భాగస్వామ్యం, ట్విట్టర్‌లో హ్యాష్ ట్యాగులు, ఫేస్‌బుక్ ఇంటర్వ్యూలు డిజిటల్ క్యాంపెయిన్‌లో ఉన్నాయి.

మనదేశంలో 87 శాతం మంది వార్తలను యూట్యూబ్‌పైనే ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ 2023 నుంచి ఇప్పటివరకు 1.2 మిలియన్ డాలర్లు యూట్యూబ్‌లో యాడ్స్ ప్రచారానికి వెచ్చించింది. మనదేశంలో 229 మిలియన్ల మందికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలున్నాయి.535 మిలియన్ల మంది వాట్సాప్ వాడుతున్నారు. 315 మిలియన్ల మంది ఫేస్ బుక్ వినియోగిస్తున్నారు. 462 మిలియన్ల మంది యూట్యూబ్ వినియోగదారులు ఉన్నారు. దీనితో రాజకీయ పార్టీలు వీరిని లక్ష్యంగా చేసుకున్నారు. తమ పార్టీల డిజిటల్ ప్రచారం, తాము అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలు, కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తున్నారు. అలాగే ప్రత్యర్థి పార్టీల నేతలు నోరుజారి మాట్లాడిన వ్యాఖ్యల వీడియోలు వైరల్ అవుతున్నాయి.

తటస్థులుగా ఉండే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు భారత రాజకీయాలను, ప్రజలను బాగా ప్రభావితం చేస్తున్నారు. వీరికున్న ఫాలోవర్లను బట్టి ఎలైట్, మెగా, మాక్రో, మైక్రోగా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను రాజకీయ పార్టీలు వర్గీకరిస్తున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ఒక పార్టీకి అనుకూలంగా తిప్పడంలోనూ, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడంలోనూ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారు.

దీనితో రాజకీయ పార్టీలు సైతం సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లపై కన్నేశాయి. ఫేస్ బుక్,ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్), ఇన్‌స్ట్రాగామ్, షేర్ చాట్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో ఖాతాలు ఉన్నాయి, పెద్ద ఎత్తున ఫాలోవర్లు ఉన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. ఓటర్లను ప్రభావితం చేయడంతోపాటు రాజకీయ పరమైన చర్చలను సోషల్ మీడియాలో రేకెత్తించేలా చేస్తున్న వారిపై కన్నేశాయి. ఎవరైనా ఏదొక సోషల్ మీడియా కలిగి ఉండి, చెప్పుకోదగిన సంఖ్యలో ఫాలోవర్లను కలిగి ఉంటే వారిపై ఆయా రాజకీయ పార్టీలు వల వేస్తున్నాయి. వారికి ప్రతి నెలా జీతంలాగా లేదా ఒకే భారీ తిప్పలు చెల్లించి తమ వైపుకు తీసుకుంటున్నాయి. తమ పార్టీలకు లబ్ధి చేకూరేలా వారితో పోస్టులు పెడుతున్నాయి. దీనితో ఎంతో కాలం నుంచి ఆయా సోషల్ మీడియా ఖాతాలను ఫాలో అవుతున్నవారు ఇన్ ఫ్లూయెన్సర్ల ప్రభావానికి లోనవుతున్నారు. ఎన్నికల్లో గెలుపొందడంలో ఒక్క ఓటు కూడా కీలకమే. 5, 10 ఓట్ల తేడాతోనూ ఓడిపోయినవాళ్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏ రిస్కూ తీసుకోదలచుకోలేదు. ఈ వెబ్‌సైట్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రాధాన్యతను రాజకీయ పార్టీలు గుర్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ఫాలోవర్లు ఉన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సుర్లు తాము పెట్టే ఒక్క వీడియో లేదా పోస్టుకే 50 వేల వరకు సంపాదిస్తున్నారని చెబుతున్నారు.

ఎన్నికల సీజన్ రెండు మూడు నెలల్లోనే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. తక్కువ ఫాలోవర్లు ఉన్నవారు 50 వేల రూపాయల నుంచి లక్ష వరకు పొందుతున్నారు. మరికొందరు రూ.5 లక్షల వరకు అందుకుంటున్నారు. 2024 చివరి నాటికి ఇండియా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెట్ విలువ 289 మిలియన్ డాలర్లు, 2026 నాటికి 400 మిలియన్ డాలర్లు చేరుకుంటుందని అంచనాలు ఉన్నాయి.


పార్టీలు తమ సందేశాలను పంపడానికి ఒకప్పుడు సంప్రదాయ మీడియా అయిన పత్రికలు, టీవీపైనే ఆధారపడేవారు. ఇప్పుడు వారు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా ఆయా రాజకీయ పార్టీలకు మేలు జరుగుతున్నట్లు మరోవైపు వీటివల్ల నష్టం కూడా జరుగుతుందని అంటున్నారు. తప్పుడు వీడియోలు, డీప్ ఫేక్‌తో తప్పుడు వీడియోలు, విద్వేషపూరిత ప్రసంగాలు, అసభ్య వ్యాఖ్యలతో కూడిన వీడియోలు, అసత్యాలు, అబద్దాలతో కూడిన వీడియోలు వంటి వాటి ద్వారా ప్రజలు ప్రభావితమయ్యేందుకు అవకాశాలున్నాయని ఆందోళన చెందుతున్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా ‘తీన్మార్’

- **తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ బంపరాఫర్**
- **ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన**
- **నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానం నుంచి బరిలోకి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికలకు కేవలం కొన్ని గంటల ముందు తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థులను హస్తంపార్టీ తీన్మార్ మోగించింది. ఇక కరీంనగర టికెట్‌పై ఆశలు పెట్టుకున్న తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్‌కు) ఇదే సమయంలో బంపర్ ఆఫర్ ఇచ్చింది. జనగామ ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్‌లో బుధవారం సాయంత్రం(ఏప్రిల్ 24న) తీన్మార్ మోగింది.



### 2027 వరకు పదవీకాలం

నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సంస్థ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పోటీ చేయగా, స్వతంత్ర అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో పల్లా విజయం సాధించగా, మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. ఈ పదవీకాలం 2027 వరకు ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.

### త్వరలో ఎన్నికలు

డిసెంబర్ 9న పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో త్వరలోనే ఈ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను లోక్‌సభ ఎన్నికల తర్వాత వచ్చే అవకాశం ఉంది. ఈ కోరికనే హస్తం పార్టీ తమ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును ప్రకటించారు.

### బీఆర్ఎస్ నుంచి రాకేశ్‌రెడ్డి

ఇక సిట్టింగ్ స్థానం నిలుపుకునేందుకు బీఆర్ఎస్ కూడా గట్టిగానే ప్రయత్నిస్తోంది. సరైన అభ్యర్థిని ఎంపిక చేసే పనిలో పడింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ తమ ఖాతాలోనే వేసుకునేందుకే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ కోసం బీఆర్ఎస్ కంపెనీ ఏనుగుల రాకేశ్‌రెడ్డిని నిలిపే యోచనలో చూపిస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# గోశాల లో మెగా వైద్య శిబిరం నిర్వహణ

**వేములవాడ జై భీమ్ న్యూస్**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని కోడేల కోసం ప్రభుత్వం మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. కోడె మొక్కులు చాలా ప్రసిద్ధి, కోడెను కడితే చాలు కోరిన కోరికలు తీర్చే రాజన్న కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. రెండు రోజుల క్రితం శ్రీ రాజరాజేశ్వర పుణ్యక్షేత్రానికి వచ్చిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు రాజన్న దర్శనం అనంతరం గోశాల లను సందర్శించి, కోడెల సంరక్షణ పై తీసుకుంటున్న చర్యలకు అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన వైద్య చికిత్స, వ్యాక్సినేషన్ అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోశాలలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి 1093 కోడెలకు వ్యాక్సినేషన్ చేయడంతో పాటు వివిధ రకాల రుక్మతులతో బాధపడుతున్న వాటికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. కోడెలకు ఇలాంటి వ్యాధులు ఎందుకు వ్యాపిస్తున్నాయి అనే విషయాన్ని తెలుసుకునేందుకు వైద్యులు క్షేత్రస్థాయిలో



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఈ నివేదికను రాష్ట్ర సీఎం ఓ కు అందించనున్నారు. కమిషనర్ గోషాలను పరిశీలించిన విషయం సి.ఎం.ఓ దృష్టికి వెళ్లగా విషయంపై ఆరా తీసిన సంబంధిత అధికారులు పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులను మొత్తం చేసి వెంటనే రాజన్న కోడెల సంరక్షణకు చర్యలు చేపట్టాలని, కోడెలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. సి.ఎం.ఓ ఆదేశాలతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ మంజువాణి పర్యవేక్షణలో గురువారం కోడెలకు వైద్య పరీక్షలు వ్యాక్సినేషన్ నిర్వహించారు. రెండు గోశాలలో ఉన్న 1093 కోడెలకు 8 మంది వైద్యులు, 15 మంది సిబ్బంది సహకారంతో వైద్య పరీక్షలతో పాటు అవసరం ఉన్న కోడెలకు వ్యాక్సినేషన్, గాలి కొంటూ వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య ఈవో కృష్ణ ప్రసాద్ వైద్య సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మౌనంగా రాజ్యాంగాన్ని మారుద్దాం.. బహిరంగ ప్రకటన వద్దు

**వడోదర, జై భీమ్ న్యూస్ :**

ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని మార్చే మాట ఆడితే బీజేపీకి నష్టం. అందుకే సైలెంట్‌గా సాధించాలి, ఇప్పుడు కాస్త ఓపిక పట్టాలి అని వడోదరలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రస్తుత ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద ఏళ్లు అవుతుంది. కానీ మనం వంద ఏళ్లు ఆర్ఎస్ఎస్ వేడుక జరుపుకోవాలని ప్రయత్నించినా సాధించలేదు. కావున, ఈ వేడుకను మరికొంత కాలం ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని, హిందూ రాష్ట్ర స్థాపన తర్వాతనే సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకుంటామని తెలియజేసే పనిని



మేము చేయబోతున్నాము అని అన్నారు. ఆర్ఎస్ఎస్ తన కొన్ని లక్ష్యాలను సాధించడానికి వంద ఏళ్లు పట్టింది. ఇది నిజంగా మన విజయమని, 2000 సంవత్సరాలుగా మనకున్న సామాజిక వ్యత్యాసమే ఇందుకు కారణమని, ముందుగా మన కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, అప్పుడే మనం అనుకున్నది సాధించగలమని అన్నారు. మా పార్టీలోని కొందరు వ్యక్తులు రాజ్యాంగాన్ని మార్చడం గురించి మాట్లాడుతున్నారు, ఇది ఎన్నికలను నేరుగా ప్రభావితం చేస్తుంది. అందుకే దీనిపై పెద్దగా మాట్లాడకుండా.. మెజారిటీ సాధించిన తర్వాత మెల్లమెల్లగా మతం ప్రకారం రాజ్యాంగాన్ని మారుద్దామని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అప్పుడే సంఘ్ వందేళ్ల వేడుకలను జరుపుకుంటుంది. ఇది నిజంగా నిదానంగా సాగుతున్న పురోగమనమని, 2000 ఏళ్లుగా మనకున్న సామాజిక వ్యత్యాసమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

### తెలంగాణ జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం సోషల్ మీడియా

## ఇంఛార్జిగా బాపట్ల కృష్ణమోహన్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్:**



గత ప్రభుత్వంలో జర్నలిస్టుల జరిగిన ప్రతి దాడిలను, అరెస్టులను సమర్థవం తంగా ఎదుర్కొన్న ఏకైక జర్నలిస్టుల సంఘం 'తెలంగాణా రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఒక్కటే. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ సందర్భం గా సోషల్ మీడియా ఇంఛార్జిగా బాపట్ల కృష్ణమోహన్ ను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కృష్ణమోహన్ ఎన్నో సామాజిక సమస్యలపై సుధీర్ఘ పోరాటాలు చేశారు. పలు సందర్భాలలో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించటం తనకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా బాపట్ల కృష్ణమోహన్ పేర్కొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనగామ జిల్లా (జఫర్గడ్) జై భీమ్ న్యూస్ :**

మండల కేంద్రంలోని తమ్మడపల్లి ఐలో ఇలందుల ఏల్లయ్య ఇటీవల మరణించగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బాదితకుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చినారు. ఈ పరామర్శలో జఫరుగడ్ మండల యూత్ కాంగెస్ పార్టీ అధ్యక్షులు రడపాక దానియేల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రడపాక రైమాన్ రడపాక రవి సామేల్ రడపాక దేవదాసు కలకోటి రవి రాజు సాంస్సన్ ఏడ్ల శ్రీనివాస్ ఇలందుల తంబితా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి

**జనగామ జిల్లా (జఫర్గడ్ ), జై భీమ్ న్యూస్ :**

మండల కేంద్రంలోని నల్లబండ చెక్ పోస్ట్‌ను జనగామ డీసీపీ సీతారాం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగంగా ముందుగా పోలీస్ చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు ప్రజలకు ఆసౌకర్యం కాకుండా ప్రతి వాహనం ను తనిఖీ చేయాలని సిబ్బందికి వివరించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు మేరకు తప్పకుండా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్ బోర్డు ప్రవేశాలపై విద్యాశాఖ కార్యదర్శి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..




**కరీంనగర్, జై భీమ్ న్యూస్**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్ ముకరంపూర్ లోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంద గణేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.. ముఖ్యఅతిథిగా సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి హాజరై మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన తరువాత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల అడ్మిషన్లు ప్రభుత్వ ఆధీనంలో జరుగుతున్నాయనే ప్రకటనను స్వాగతిస్తున్నామని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు.. ఇప్పటివరకు కార్పొరేట్ విద్యా సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ చేసిన ప్రవేశాలను తక్షణమే రద్దు చేసే విధంగా ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే జారిమానతోనే కాకుండా ఆ కళాశాల గుర్తింపును రద్దు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. నారాయణ, చైతన్య విద్యాసంస్థలు అనుమతి లేకుండా అనేక క్యాంపస్లను నడుపుతున్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపి మూసివేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ ద్వారా ప్రవేశాలు చేయడం దానిపై పూర్తి విధి విధానాలను త్వరలో ప్రకటించాలని ఆ ప్రకటన ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాల దోపిడి పై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ ఫీజులపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరారు. శ్రీ చైతన్య ,నారాయణ దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు చేస్తూ తల్లిదండ్రులను విద్యార్థులను మోసగిస్తున్నారని యజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులను వారినీ నమ్మి ప్రవేశాలు తీసుకోవద్దని పిలుపునిచ్చారు.. జిల్లా అధ్యక్షులు సంద గణేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జూనియర్ కళాశాలల వసతులపై, వాటి అనుమతులపై జిల్లా విద్యాధికారి నిర్లక్ష్యం వహిస్తున్నాడని వాటి షిఫ్టింగ్ పర్మిషన్ ఎక్కడ ఉన్నాయి ఆ కళాశాలు ఎక్కడున్నాయో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వేసవి తరగతులు కళాశాలలు నడుపుతున్నప్పటికీ వారికి ఇప్పటివరకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ప్రవేశాలకు అనుమతి రాక ముందే అనేక కళాశాలలు ప్రవేశాలు చేస్తున్నాయని అయినా జిల్లా అధికారి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే జిల్లా విద్యాధికారి స్పందించి వసతులు, షిఫ్టింగ్ పర్మిషన్ లేని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో సాయి, కిరణ్, విజయ్, నవీన్, తిరుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్ :**

ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన కేజీబీవీ విద్యార్థులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అభినందించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో అభినందించి, ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కెజిబివి సిరిసిల్ల ఎంపీసీ. గంగాభవాని 987 /1000 , కెజిబివి. మర్రిపల్లి బీపీసీలో ఎం. ప్రసన్న 978 /1000, కేజిబివి తంగళ్లపల్లి సీఈసీలో జి. వైష్ణవి 911/ 1000 ,ఎంపీహెచ్‌డబ్ల్యూలో పి. హాసిని 980 /1000 ప్రథమ సంవత్సర ఫలితాలు కేజిబివి సిరిసిల్ల బీపీసీలో వైష్ణవి 433/440, కేజిబివి. మర్రిపల్లి ఎంపీసీలో జి. హస్విత 453/470. కెజిబివి రుద్రంగి హారిక 452/470, కేజిబివి తంగళ్లపల్లి, సీఈసీలో వై. అశ్విని 440/500 , ఎంపీహెచ్‌డబ్ల్యూలో సిఎచ్. రేష్మ 480/500 మార్కులు సాధించారు . ఇంటర్ ద్వితీయ సంవత్సరం 205 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు అందులో 174 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 271 మంది విద్యార్థులకు 230 మంది ఉత్తీర్ణత సాధించారు మొత్తం 85శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్ కుమార్, సెక్టోరల్ అధికారి పద్మజ, కేజీబీవి పాఠశాలల స్పెషల్ ఆఫీసర్స్, టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్ :**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బోయినపల్లి మండలం కొదురుపాక, విలాసాగర్ లోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని, ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్ పుష్పలత, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కెరీర్ పాయింట్, న్యూ చైతన్య విద్యార్థుల స్టేట్ ర్యాంకులతో సక్సెస్




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కెరీర్ పాయింట్ న్యూ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం జరిగింది. కావున రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల కు కళాశాలల యాజమాన్యం తార్నాక లోని కళాశాల ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంతో ప్రతిభను ఘనపరిచి ద్వితీయ సంవత్సరంలో సౌమ్య 990/1000 సాధించింది. ప్రథమ సంవత్సరంలో ఎంపిసి గ్రూపులో 468/470,467/470 బైపీసీ గ్రూప్‌లో 437/ 440,437/440 మరియు ఎంఇసి గ్రూపులో 488/500 ఇలా మార్కులు సాధించడం ఎంతో సంతోషకరం అని కెరీర్ పాయింట్ మరియు న్యూ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఉదయ్ భాస్కర్ రావు డాక్టర్ ప్రదీప్ తోట, శ్రీదేవి మేడం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టేందుకు ప్రధాని మోదీ ప్రయత్నం

- ప్రజలను విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నం
- కులగణన చేసి సంపదను అధికశాతం ప్రజలకు పంచడమే రాహుల్ ధ్యేయం
- ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు,నల్లధనం వెలికితీత,పేదల అకౌంట్ లో రూ.15 లక్షలు మోసం చేసిన మోదీ
- బీజేపీ ప్రభుత్వం పదేండ్ల మోసంపై చార్జిషీట్ ఆవిష్కరణ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదారాబాద్, జై భీమ్ న్యూస్**

కొద్దిమంది తన స్నేహితులు, క్రోనీ కేపిటలిస్టులకు దేశ సంపదను కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. జనాభాను కులాలు, మతాలుగా విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఒక రాష్ట్రం పై మరొక రాష్ట్రం దాడి చేసి సంపదను దోచుకునేవి.. ప్రస్తుతం ఈ దేశంలో మోడీ హయాంలో అదే ధోరణి కొనసాగుతోంది. పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోడీ ప్రభుత్వం ఎన్నివిధాలుగా మోసం చేస్తుందో చూశాం. రాబోయే ఎన్నికల్లో గెలుపొందేందుకు మోసపూరిత హామీలు ఇస్తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ గతంలో హామీ ఇచ్చారు. పదేళ్లలో ఈ హామీని అమలు చేయలేదు. ప్రపంచవ్యాప్తంగా పేరుకుపోయిన భారతీయుల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోని పేదవాళ్ల అకౌంట్లో రూ. 15 లక్షల చొప్పున జమ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దేశంలో ఏ ఒక్క పేదవాని అకౌంట్లో రూ. 15 లక్షలు జమ కాలేదు. పెద్ద నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీని అరికడతామని చెప్పారు. పదేళ్లయిన ఈ హామీకి సంబంధించిన సమాచారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. ప్రధాని మోడీ తన కొద్దిమంది స్నేహితులు, క్రోనీ క్యాపిటలిస్టులు కోసం సంపదను ఎలా దోచిపెడుతున్నాడో యువ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి వివరంగా ఈ దేశ ప్రజలకు చాటారు. దేశ సంపదను కొద్దిమందికి కట్టబెట్టాలని చూసే మోదీ ప్రభుత్వం ఓవైపు.. కుల గణన చేసి అధిక శాతం ఉన్న జనాభా కు ఈ దేశ సంపదను పెంచాలని రాహుల్ గాంధీ మరోవైపు ఈ ఎన్నికల్లో పోరాటం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, లౌకికవాదం, ఈ దేశ సంపదను కాపాడేందుకు రాహుల్ గాంధీ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారని తెలిపారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మీడియా ముందుకు రావాలని ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. చార్జ్ షీట్ లో పేర్కొన్న ప్రతి విషయాన్ని ప్రతి పౌరునికి ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి..
- ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు: అమిత్ కటారియా
- ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పవర్ ప్రజెంటేషన్
- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కలెక్టర్లు, సీపీ, ఎస్పీల హాజరు.
- పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్ :**

పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా ఆదేశించారు. ఈ మేరకు అధికారులంతా సమన్వయంతో పారదర్శకంగా పనిచేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పార్లమెంట్ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, పలువురు అధికారులతో ఎన్నికల పరిశీలకులు సమావేశం అయ్యారు. ఈ మేరకు కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వివరాలను ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సోషల్ మీడియా పోస్టు పై ప్రత్యేక దృష్టి సరించాలని సూచించారు.పార్లమెంటు నియోజకవర్గం పోలీస్ శాఖ పరిశీలకులు మనీష్ చౌదరి మాట్లాడుతూ శాంతియుతంగా ఎన్నికలు పూర్తయ్యేలా పోలీస్ అధికారులు బాధ్యతతో పని చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ ఏ కంప్లైంట్ వచ్చినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు ఏ సమయంలోనైనా వచ్చే ఫిర్యాదులపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, నగదు తరలింపు తోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అధికారులు ఏ సమయంలోనైనా ప్రజల నుంచి వచ్చే కాల్స్ ను రిసీవ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా పెట్టాలని పేర్కొన్నారు. కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉదయం 11:30 నుంచి 12:30 మధ్యలో ఏదైనా ఫిర్యాదులపై ప్రజలు నేరుగా కలువవచ్చని సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని కుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థుల వ్యయం పై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎక్కడ నిబంధన ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధికారులంతా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు. కరీంనగర్లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో 11:30 నుంచి 12:30 వరకు అందుబాటులో ఉంటానని, ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా కలవవచ్చని సూచించారు.

**పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం..**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా జిల్లా యంత్రాంగం తరఫున పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, 42 మండలాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం జనాభా 23 లక్షల 83 వేల జనాభా ఉందని తెలిపారు. ఇందులో మొత్తం ఓటర్లు 17 లక్షల 88 వేలు ఉన్నారని, పురుషులు 8 లక్షల 73, 952, మహిళలు తొమ్మిది లక్షల 14 వేల ఉన్నారని చెప్పారు. పిడబ్ల్యుడి ఓటర్లు 41, 718 మంది, 85 సంవత్సరాలు దాటిన ఓటర్లు 13,780 మంది ఉన్నారని తెలిపారు. వీరందరూ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పార్లమెంట్ పరిధిలో 2194 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఇందులో అన్ని వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, నీడ వసతి, ర్యాంపులు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల నుంచి కొన్ని మండలాలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట ముస్తాబాద్ తంగళ్ళపల్లి వీర్నపల్లి, ఇల్లంతకుంట, బోయిన్పల్లి, వేములవాడ ,వేములవాడ రూరల్ కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, సిద్దిపేట జిల్లా నుంచి బెజ్జంకి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్, హనుమకొండ జిల్లా నుంచి కమలాపూర్, భీమ్ దేవర పల్లి, ఎల్కతుర్తి , వేలేరు మండలాలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మల్యాల, కొడిమ్యాల, కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాలు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయని తెలిపారు. 1484 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మొత్తం పోలింగ్ సిబ్బందిని అధికారులతో కలుపుకొని 13635 మందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. 288 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ప్రశాంతంగా పోలింగ్ సాగేలా ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా 106 ఫిర్యాదులు వచ్చాయని ఇందులో 73 ఫిర్యాదులను పరిష్కరించామని పేర్కొన్నారు. సువిధ కింద అనుమతుల కోసం 142 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 102 అనుమతులు ఇచ్చామని, 15 ప్రాసెస్ లో ఉన్నాయని వివరించారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 36 మంది అభ్యర్థులు 62 నామినేషన్ వేశారని తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటివరకు ఏడు కోట్ల 95 లక్షల నగదును పట్టుకున్నామని వివరించారు. అక్రమంగా తరలిస్తున్న 23 లక్షల 71 వేల విలువగల మద్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. రెండు కిలోల 342 గ్రాముల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. 14 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నగదు సామాగ్రి తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 75% పోలింగ్ నమోదయిందని, ఈసారి మరింత పెంచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. ఈ మేరకు యువత నుంచి మంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. 46వేల మంది కొత్త ఓటర్లు నమోదయ్యారని వివరించారు. ఎన్నికల నిర్వహణకు 8552 ఈవీఎంలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే ఏర్పాటు చేసేందుకు అదనంగా ఈవీఎంలను సిద్ధంగా ఉంచుతున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కడ ఏ ఇబ్బంది రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**కరీంనగర్ సిపి అభిషేక్ మోహంతి**

పార్లమెంటు ఎన్నికలకు పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేర్కొన్నారు. ఎన్నికల పరిశీలకులకు పోలీస్ శాఖ తరపున తీసుకుంటున్న చర్యలను సిపి వివరించారు. ఎన్నికల నేపథ్యంలో ఎప్పటికప్పుడు నగదు సామాగ్రి తరలించకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా తమ శాఖ తరపున ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నిక్తా పట్నాయక్, సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్ డి ఓ కే మహేశ్వర్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ కీమా నాయక్, హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, కాజీపేట హుస్నాబాద్ ఏసీపీలు తిరుమల్, సతీష్, ఆర్డీవోలు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో యువతిపై సామూహిక అత్యాచారం



**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

రాష్ట్ర రాజధాని బెంగళూరులో 23 ఏళ్ల యువతిని కామందులు కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారం చేశారు. ఈ ఘటన బెంగళూరు హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు విచారణ అనంతరం నిందితుల గురించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఢిల్లీ ప్రయాణం



**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మనోజ్ కుమార్ యాదవ్ ఢిల్లీ ప్రయాణం చేస్తున్నాడని అమ్మ ఆద్మీ పార్టీ మీడియా కన్వీనర్ జగదీష్ వి సదం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మనోజ్ కుమార్ యాదవ్ స్విగ్గీ డెలివరీ బాయ్ గా బెంగళూరులో పని చేస్తున్నారు. అతను మనందరి నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయినప్పటి నుంచి గడ్డం వదిలి తన నిరసనను తెలియజేస్తున్నారు. రేపు బైక్ పై ఢిల్లీ వెళ్లి అక్కడ ఎన్నికల ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. మీ అందరి శుభాకాంక్షలూ ఆయనతో ఉండాలని ఇలాంటి లక్షలాది మంది అభిమానులు అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరంకుశ మోడీ పాలనకు వ్యతిరేకంగా యుద్ధం చెయ్యాల్సిందే వస్తుంది అని అన్నారు.

## జనజాతర సభ సక్సెస్



**హన్మకొండ జై భీమ్ న్యూస్:**

ఓరుగల్లు జనజాతర బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నా మనసార ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి. బుదవారం మడికొండలో ఈనాడు ఆఫీస్ ఎదురుగావున్న మైదానంలో వరంగల్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న ఓరుగల్లు జనజాతర బహిరంగ సభను జయప్రదం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు జిల్లా ప్రజలకు మరియు బహిరంగ సభను కవరేజ్ చేసిన ప్రింట్, ఫోటో ఎలక్ట్రానికి మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు మరిద్యు ధన్యవాదాలు తెలిపారు తెలిపారు. వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ నగరంగా జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి వరంగల్ మహానగరంపై వరాలు ప్రకటించడంపై వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, హన్మ కొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హన్మకొండ జిల్లా ప్రజలపక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# గొప్ప మహనీయులు జన్మించిన మాసం



రాజన్న సిరిసిల్లా జిల్లా, జై భీమ్ న్యూస్ ఇల్లంతకుంట మండలం దళిత బహుజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో న,డా.బాబా సాహెబ్ అంబేద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రావు,మహాత్మ జ్యోతి రావు పూలే మహనీయుల జయంతోత్సవ సభ మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేశారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు,బహుజన ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క మాల మాదిగ సామాజిక వర్గానికో సంబంధించిన వ్యక్తి కాదని ఒక సమూల శక్తి అని అన్నారు.ఎందుకంటే ఏప్రిల్ మాసంలో 14 వ తేదీన ఒక దండవేసి దండం పెట్టి అప్పటి వరకు అంబేద్కర్ సిద్ధాంతం నాకు మాత్రమే తెలుసు అనే నానుడి తో ఉంటాం కానీ మనం చేయాల్సిందల్లా ఆయన ఒక్క జీవితం ఏ విధంగా ఉండే ఆ జీవితంలో జరిగిన అవమానాలు నా జాతి ప్రజలకు రాకూడదు అనే ఒక దృఢమైన సంకల్పంతో ఒక విజ్ఞతతో ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశం వెనుకబాటు తనాన్ని ఎన్నో వ్యవ ప్రయసాలకు ఓడిదోడికి ముందుకు వెళ్లి ఒక మహొన్నతమైన ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి డా బాబాసాహెబ్ అంబేద్కర్.అంతే కాకుండా ఆయన తనకు తాను ఒక గురువు ఏర్పచుకుని ఆయాన సిద్ధాంతాల్ని అవపోసన చేసుకుని ముందుకెళ్లిన మహా జ్ఞాని.అంబేద్కర్ చదువుకునే రోజుల్లో ఎన్నో అవమానాలు పడి తను పడ్డ అవమానాలు ఎవరు పడకూడదు అనే దృఢ సంకల్పంతో రాజ్యాంగాన్ని రాశారు. ఆ రాసే సమ యంలో కూడా ఎన్నో ఒడిదుడుకులు వచ్చిన వెనెక్కి తగ్గకుండా ముందుకు వెళ్లిన మహొన్నత శక్తి అంబేద్కర్.ఈయన 1956 డిసెంబర్ 6 వ తేదీన బొంబాయి మహానగరంలో కన్నుమూశారు. అదేవి ధంగా మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క జీవితం చాలా ఆదర్శవంతం ఎందుకంటే ఆయన ఏప్రిల్11 వ తేదీన 1827వ సంవత్సరంలో జన్మించారు.ఈ రోజుల్లో మన ఆడపడుచులు చదువుకుంటు న్నారు అంటే ఆయన పెట్టిన చలువే ఆయన స్వతహాగా ఉపాధ్యాయులు కావడం ఆయన జీవన సహచరి అయిన మహాత్మా సావిత్రి బాయిని చదివించుకుని బడుగు బలహీన వర్గాలకు విద్యా ఆ రోజుల్లో అందని ద్రాక్షా అని చెప్పవచ్చు. పూలే నిరంతరం బడుగు బలహీన వర్గాలకు ఆ రోజుల్లో అత్యంత అవమాన కర రీతిలో జీవనం సాగిస్తున్నారు దానిని రూపుమపాలని విద్యావ్యాప్తికి కృషి చేసిన వ్యక్తి. బాల్యవివా హాలు చేయకూడదు అని వారికి విద్య నేర్పినాడు. స్త్రీ ఇంటికే పరిమితము కాకూడదు వారికి కూడా స్వేచ్ఛ ఉండాలని స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేసినారు.బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5 వ తేదీన 1908 లో ఒక సాధారణ దళిత కుటుంబంలో పుట్టిన వ్యక్తి అప్పటి వరకు ఆధిపత్య పోరులో భాగంగా స్వతహాగా ఎదిగిన వ్యక్తి జగ్జీవన్ రామ్ ఈయన భారతీదేశ ఉప ప్రధానిగా సేవలు అందించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దానిని అమలు చేసే ప్రక్రియలో భాగంగా అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించిన మేధావి. మనం ఎప్పుడు కూడా జై భీం అనే నినాదాలు చేస్తూ అప్పటిమందమే అంటూ మళ్ళీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే తీరుతో ఉన్నాం అసలు జై భీమ్ యొక్క అర్థం ఏంటి అనగా పార్శీ భాషలో నీలో ఉన్న గొప్పతనాన్ని నేను గౌరవిస్తున్నాను అని అర్థం దీనిని మనం అంతటి గొప్ప వాక్యాన్ని కడుతున్నమా?లేక గౌరవిస్తున్న మా?ఇక్క సారి ఆలోచించుకో వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఈ ఎప్రిల్ మాసాన్ని కొంతమంది ఎప్రిల్ పూల్ అనే పిలుపుతో అపహాస్యం చేస్తూ ఇంతమంది మేధావులు కన్నా మాసాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇకనైనా మనం అనగా దళిత బహుజనులైన ఏప్రిల్ మాసం పూల్ నెల కాదు గొప్ప మహనీయులు జన్మించిన మాసంగా పరిగణించుకోవలన్నారు.ఇంత గొప్ప మహనీయులు జన్మించిన నెల ఏప్రిల్ ఫూల్ నెల కాదని ఆధునిక భారత దేశంలో ఉన్న యువతి యువకుల్లారా మన బతుకులకు వెలుగులు నింపిన మహ మహనీయులు జన్మించిన నెలను ఒక పండుగలాగా జరుపుకువాలని వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరు పాటుపడా లని పేర్కొన్నారు. పరిగణించుకోవలన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సావనపెల్లి రాకేష్,మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు తడకపెళ్ళి భూమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య,ఎస్సిఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాల్ రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మూడోసారి అంతరిక్షంలోకి సునీతా విలియమ్స్!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

భారత సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునీతా విలియమ్స్.. మూడోసారి అంతరిక్షయానం చేయనున్నారు. ఈసారి ఆమెతో పాటు బట్చ్ విల్మోర్ కూడా వెళ్లనున్నారు. వారు వారం పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఉంటారు. వారిద్దరూ బోయింగ్ సంస్థకు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌకలో మే 6న నింగిలోకి పయనం కానున్నారు. అమెరికా అంతరిక్ష సంస్థ– నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా ఆ వ్యోమనౌకలో నిర్వహిస్తున్న మొదటి మానవసహిత యాత్ర ఇది. దీనిలో భాగంగా స్టార్‌లైనర్ సామర్థ్యాలను పరిశీలించనున్నారు. ఇది విజయవంతమైతే.. ఐఎస్ఎస్‌కి వ్యోమగాములను పంపే మిషన్ల కోసం ఆ వ్యోమనౌకను సర్టిఫై చేసే ప్రక్రియను నాసా ప్రారంభిస్తుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారత సంతతికి చెందిన రెండో మహిళగా సునీతా విలియమ్స్ గుర్తింపు పొందారు. సునీత తొలి పర్యటన.. 2006 డిసెంబరు నుంచి 2007 జూన్ వరకు సాగింది. నాడు మొత్తం నాలుగు విడతల్లో 29 గంటల 17 నిమిషాల పాటు స్పేస్‌వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు సృష్టించారు. తర్వాత 2012లో నాలుగు నెలల పాటు ఐఎస్ఎస్‌లో విధులు నిర్వర్తించారు.

## రోదసిలోకి మరో ముగ్గురు చైనా వ్యోమగాములు!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

చందమామపైకి 2030 నాటికి మానవులను పంపాలన్న లక్ష్యం దిశగా చైనా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా భూదిగువ కక్ష్యలోని తన రోదసి కేంద్రంలోకి ముగ్గురు వ్యోమగాములను పంపనుంది. షెంఝౌ–18 వ్యోమనౌక ద్వారా గురువారం ఈ యాత్ర చేపట్టనుంది. ఇందుకోసం తుది కసరత్తు చేపడుతోంది. రోదసిలోకి వెళ్లే వ్యోమగాములు యె గువాంగ్‌ఫు, లీ కాంగ్, లీ గువాం గ్సులను బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పరిచయం చేసింది. వీరిలో కాంగ్, గువాంగ్సులకు ఇది తొలి యాత్ర. గోబీ ఎడారిలోని జియుక్వాన్ ఉపగ్రహ కేంద్రం నుంచి వీరు రోదసిలోకి పయనమవుతారు. భూకక్ష్యలోని తియాంగాంగ్ అంతరిక్ష కేంద్రంలో ఆరు నెలలు బస చేస్తారు. గత అక్టోబరు నుంచి అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు వ్యోమగాములు భూమికి తిరిగొస్తారు. తాజాగా రోదసిలోకి వెళ్లే వ్యోమగాములు శాస్త్రీయ పరిశోధనలు చేపడతారు. అంతరిక్ష వ్యర్థాల నుంచి రక్షణ కల్పించే సాధనాలను తియాంగాంగ్ రోదసి కేంద్రానికి అమరుస్తారు. సైన్స్ విద్యకు ఆదరణ కల్పించే కసరత్తును చేపడతారు. తన అంతరిక్ష కేంద్రంలోకి విదేశీ వ్యోమగాములు, అంతరిక్ష పర్యాటకులకు అనుమతి చ్చేందుకు కూడా చైనా కసరత్తు చేస్తోంది.

# బిజెపి దోపిడి నుండి భారతదేశాన్ని కాపాడుకుందాం

**- ప్రభుత్వ ఆస్తులు మాయం**

**- కరోనా విరాళాలు మాయం**

**- దేశాన్ని పట్టి పీడిస్తున్న బిజెపి దోపిడిని లెక్కల్లో చూద్దా మంటున్న బరిగెల శివ.**

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

టాటా: 1500 కోట్లు, విప్రో :1200 కోట్లు, బిర్లా గ్రూప్ : 500 కోట్లు, ఐటిసి: 150 కోట్లు, హిందుస్తాన్ యూనిలీవర్: 100 కోట్లు5, అనిల్ అగర్వాల్ (వేదాంత): 100 కోట్లు, హీరో సైకిల్: 100 కోట్లు, బజాజ్ గ్రూప్: 100 కోట్లు, షిర్డీ ఆలయం: 51 కోట్లు, బీసీసీఐ: 51 కోట్లు, సిఆర్‌పిఎఫ్: 33 కోట్లు, నవయుగ:30 కోట్లు, అక్షయ్ కుమార్, నటుడు: 25 కోట్లు, సన్ ఫార్మా: 25 కోట్లు, ఓలా: 20 కోట్లు, పేటీఎం: 5 కోట్లు ం హ్యాండ్‌వాష్, ముఖేష్ అంబానీ: 500 కోట్లు ం ఆసుపత్రి, అదానీ గ్రూప్ 500 కోట్లు, ఆనంద్ మహీంద్రా: హోటల్స్ ం వెంటిలేటర్, మేఘ:6 కోట్లు, మై హోం:5 కోట్లు, ప్రభాస్, నటుడు: 4 కోట్లు, నాదెల్లా (మైక్రోసాఫ్ట్): 2 కోట్లు, అనితా డోంగ్రే: 1.5 కోట్లు, అల్లు అర్జున్ :. 1.25 కోట్లు, రామ్ చరణ్: 1.40 కోట్లు, సోమనాథ్ ఆలయ ట్రస్ట్: 1 కోట్లు, పవన్ కళ్యాణ్, నటుడు: 2కోట్లు, మహేష్ బాబు, నటుడు: 1 కోట్లు, చిరంజీవి, నటుడు: 1 కోట్లు, హేమ మాలిని, నటుడు: 1 కోట్లు, బాల కృష్ణ, నటుడు: 1 కోట్లు, జూనియర్ ఎన్టీఆర్, నటుడు: 75 లక్షలు, సురేష్ రైనా, క్రికెటర్: 52 లక్షలు, సచిన్ టెండూల్కర్, క్రికెటర్: 52 లక్షలు, సన్నీ డియోల్: 50 లక్షలు, కపిల్ శర్మ: 50 లక్షలు6, రజనీకాంత్: నటుడు: 50 లక్షలు, సౌరవ్ గంగూలి: 50 లక్షలు, గౌతమ్ గాంభీర్ రోజు 15 వేలమందికి అన్నం పెట్టిస్తున్నారు.దాదాపు అన్ని ప్రభుత్వ ఉద్యోగులు: వారి జీతంలో 1–5 రోజులు ఇస్తున్నాయి.ఇవి కాక దేశంలోని సామాన్య ప్రజలు ఒక్కొక్కరు 100 నుండి ఆపై స్థాయిలో ఇచ్చిన వాటి ద్వారా వచ్చినవి మరో 9000 వేల కోట్లు..ఇక పెట్రోల్,డీజిల్ ధరల పెంపు ద్వారా వచ్చినవి 8.5 లక్షల కోట్లుగ్యాస్ ధరల పెంపు ద్వారా వచ్చినవి మరో 2 లక్షల కోట్లువిమాన ఇంధనం ధరల పెంపు ద్వారా 50 వేల కోట్లు.బిఎస్ఎన్ఎల్ ఎయిర్ ఇండియా,రైల్వే, భారత్ పెట్రోలియం,షిప్పింగ్ కార్పొరేషన్, కంటైనర్ కార్పొరేషన్, పోర్టులు,నేషనల్ హైవేలు వంటి ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ద్వారా వచ్చినవి 5 లక్షల కోట్లుఇంత డబ్బు ఎటు పోయింది?లక్షల కోట్లు ఏమయ్యాయి??మోడీ వచ్చిన ఏడేళ్ల కాలంలో ప్రజల సంక్షేమం కోసం ఒక్క పథకం అయినా పెట్టిండా?ప్రశ్నిస్తే దేశ ద్రోహి అనే ముద్ర. సిబిఐ ఈడి, ఇన్కమ్ టాక్స్ ల పేరుతో బెదిరింపులు,దాడులు.దేశం కోసం ధర్మం కోసం..భారతీయుడా మేలుకో..ఇప్పటికైనా వాస్తవం తెలుసుకొండి.ఇప్పటికీ మేలుకోకపోతే నీ ఒంటిపై ఉన్న బట్టలను కూడా నీకు కాకుండా చేస్తారు. బీజేపీ నాయకులు.

**బై బై మోడీ...**

**పూర్తిగా తప్పకుండా చదవండి**

బీజేపీ ఓడిపోవాలని దేశం ఎందుకు కోరుకుంటోంది


దయచేసి దీన్ని మీ అన్ని గ్రూప్‌లు, తెలిసిన వారికి, సంబంధిత వ్యక్తులకు పంపండి. దయచేసి ప్రతి వ్యక్తి కనీసం 100 మందిని లక్ష్యంగా చేసుకోండి. మీరు చేసే ఈ పని తాలూకు గొలుసుకట్టు (డోమినో) ప్రభావం వల్ల ఒక వారంలో 10 కోట్ల మందికి, మూడు వారాల్లో 100 కోట్ల మందికి చేరుతుంది.

గాంధేయవాదులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
అంబేద్కర్‌వాదులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
రాజ్యాంగకర్తలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
లౌకికవాదులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
దళితులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
ఎస్సీలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
ఎస్టీలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
ఓబీసీలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
ఆదివాసీలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
సిక్కులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
క్రైస్తవులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు.
ముస్లింలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు .

**ఎందుకంటే ...**

**బీజేపీ అన్ని రంగాల్లో విఫలమైంది...**

**- ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు,**
**- పెట్రోలు లీటరుకు రూ. 35,**
**- మహిళల రక్షణ ఇంకా భద్రత,**
**-నల్లధనాన్ని వెనక్కి రప్పించడం,**
**- క్రోనీ క్యాపిటలిస్టులను పెంచి పోషించడం,**
**- న్యాయవ్యవస్థకు ఆటంకం కలిగించడం,**
**- మీడియాను హైజాక్ చేయడం,**
**- ప్రపంచ ఆకలి సూచీలో దిగజారడం,**
**- పేదరిక సూచీలో దిగజారడం,**
**- ప్రపంచ శాంతి సూచీలో దిగజారడం,**
**- ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వంలోకి దిగజార్చడం,**
**- రాజకీయాలను నేరస్థులు, రేపిస్టులు ఇంకా అవినీతి నేతలతో నింపడం,**
**- జీరో మీడియా ఇంటరాక్షన్‌లు,**
– సంపదను కొందరి చేతుల్లోనే పోగయ్యేలా చేయడం,



–అసలైన నేతలకు బదులుగా కుమారులు, కుమార్తెలను ప్రోత్సహించడం:

**వారసత్వ రాజకీయాలు,**

–కాషాయీకరించబడిన చరిత్ర,
–కాషాయీకరించబడిన విద్య,
–కాషాయీకరించబడిన సినిమా,
–కాషాయీకరించబడిన క్రికెట్,
– ప్రణాళిక లేని నోట్ల రద్దు, తదనంతర గందరగోళం, ప్రాణ నష్టం,
–ప్రణాళిక లేని లాక్‌డౌన్‌లు, ఫలితంగా గందరగోళం, కార్మికులు ఇంటికి నడుచుకుంటూ తిరిగివెళ్లడం, మధ్యలోనే తిరిగి రాని లోకాలకు చేరడం..
–ద్వేషపూరిత ప్రసంగాలు పెరగడం,
–కొట్టి చంపడాలు,
–అల్లర్లు,
–ఉగ్రవాది గాడ్సేను బహిరంగంగా కీర్తించి, ఆరాధించడం,
–కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దేశానికి అవసరమైనప్పుడు విదేశాలకు పంపడం,
– రైలులో కాల్చివేత,
– బుల్డోజర్ ర్యాలీలు, పోకిరి చర్యలతో అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ట దెబ్బతినడం,
–మహిళా రెజ్లర్లను అవమానించడం,
–రైతుల నిరసనను దేశద్రోహంగా ముద్రవేయడం,
–మణిపూర్ పాపం,
మరెన్నో...

రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారిని మన కోసం, దేశ ప్రయోజనాల కోసం మనం ఓడించేలా చేయాలి.

2024 రాజ్యాంగం,
2029 అవును, రాజ్యాంగం మాత్రమే
2034 మళ్లీ రాజ్యాంగం
ఇంకా అంతకు మించి...

మీ చుట్టూ ఉన్నవారిలో కనీసం 11 మందికి అవగాహన కల్పించడండి, జాతీయవాద ఓటర్లను లౌకిక ప్రజాస్వామ్య భారతదేశం కోసం ఓటు వేసేలా మార్చండి.

మన పిల్లలు సమ్మిళిత భారతదేశాన్ని చూడాలి
మన జీవితం ముగిసింది
మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తించాలి
సురక్షిత సమాజాన్ని
సురక్షిత జీవితాన్ని
సురక్షిత భవిష్యత్తును
మనం అందించాలి

మన తర్వాత తరం కోసం, దీన్ని అర్థం చేసుకుని, వివిధ ప్రాంతాల గ్రూపులో షేర్ చేయండి, అలాగే స్నేహితులతో షేర్ చేయండి, దీని ఆవశ్యకతను వారికి వివరించండి

**కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి**

**ప్రియమైన కాంగ్రెస్ నాయకులారా.....**

ఈ గ్రూప్‌లో షేర్ చేసిన కంటెంట్‌ను మీ డివిజన్, బ్లాక్, బూత్ గ్రామస్థాయి వాట్సాప్ గ్రూప్‌లు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు పంపిణీ చేయాలని టిపిసిసి వార్ రూమ్ మిమ్మల్ని కోరుతోంది.టీపీసీసీ వార్ రూమ్ నుంచి వచ్చే సందేశాలు గ్రామ స్థాయి లో ప్రతి ఒక్క ఓటర్ కి ప్రతి రోజు అందేలా చూడండీ .సాధ్యమైనంత ఎక్కువ మంది ఓటర్లకు మన 5 హామీల గురించి చెప్పండి .మీరు మా పార్టీకి అండగా ఉన్నారని, అందరం కలిసి వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశిస్తున్నాము...

# ధోనీని అంత కోపంగా ఎప్పుడు చూడలేదు



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
సాధారణంగా ఎంతో కూల్‌గా కనిపించే క్రికెటర్లు ఏదో ఒక సమయంలో అగ్రేసివ్‌గా కనిపించడం చూస్తూ ఉంటాం. అయితే తన జట్టును గెలిపించాలి అనే ఉద్దేశంతో కొన్ని కొన్ని సార్లు ఏకంగా తమ బాగోద్వేగాలను కంట్రోల్ చేసుకోవడంలో విఫలమౌతూ ఉంటారు. ఈ క్రమంలోనే కోపంతో ఊగిపోవడం జరుగుతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రత్యర్థి ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగడం కూడా చేస్తూ ఉంటారు ఎంతమంది ప్లేయర్లు. ఇలా ఇప్పటివరకు ప్రొఫెషనల్ క్రికెట్లో ఎంతో మంది ప్లేయర్లు ఏకంగా ప్రత్యర్తి ఆటగాళ్లతో వివాదానికి దిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఇక మిస్టర్ కూల్ అనే పదానికి మాత్రం అటు టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని కేరాఫ్ అడ్రస్ గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా సరే ఎంతో కూల్‌గా ఉంటాడు. తన చిరు నవ్వుతోనే ప్రత్యర్దులను భయపెడుతూ ఉంటాడు మహేంద్ర సింగ్ ధోని. తన వ్యూహాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్‌ను తన వైపుకు తిప్పుకోగల సమర్ధుడు ధోని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎప్పుడు ఎంతో కూల్ గా కనిపించే ధోని కొన్ని కొన్ని సార్లు మాత్రం కోపంతో ఊగిపోతూ ఉంటాడు. అయితే ఇదే విషయం గురించి ఇక ధోని సహచరుడు సురేష్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2014లో పంజాబ్ చేతిలో క్వాలిఫై.. 2లో ఓడినా తర్వాత ధోని చాలా కోపంగా కనిపించాడు అంటూ రైన చెప్పుకొచ్చాడు. మిస్టర్ కూల్‌ని అలా ఎప్పుడూ చూడలేదు అంటూ గుర్తు చేసుకున్నాడు. 31 బంతుల్లో 42 పరుగులతో ధోని క్రీజులో ఉన్న జట్టును గెలిపించుకోకపోవడంతో డ్రెస్సింగ్ రూమ్ లోకి వచ్చి ప్యాడ్లు బ్యాట్‌ని విసిరి కొట్టాడు అంటూ రైన గుర్తు చేసుకున్నాడు. కాగా ఈ మ్యాచ్లో 27 పంతులు 81 అడుగులు చేశాడు సురేష్ రైన.

## పాక్ ప్లేయర్ పై ప్రశంస.. జోక్ ఆఫ్ ది ఇయర్ అంటున్న నేటిజన్స్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
పాకిస్తాన్ ఆటగాళ్లు ఏం చేసినా అది సోషల్ మీడియాలో ఎప్పుడు సెన్సేషన్ గా మారిపోతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్లేయర్లు చేసిన పని ఏదైనా ఎప్పుడు ట్రోల్స్ కి గురవుతూ ఉంటుంది.ఏకంగా తమ గురించి తాము గొప్పలు చెప్పుకోవడంలో ఆ దేశ ఆటగాళ్లు ఎప్పుడూ ముందుంటారు. అదే సమయంలో భారత క్రికెటర్లపై విమర్శలు గుప్పించడంలో కూడా ముందుంటారు అని చెప్పాలి. భారత క్రికెటర్లకంటే తాము గొప్పవాళ్ళు అని ఎప్పుడు సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ ఉంటారు. ఇంకోవైపు ఇక తమ ఆట తీరుతో కూడా ఎప్పుడు వార్తల్లో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటారు పాకిస్తాన్ క్రికెటర్లు. తప్పకుండా గెలుస్తుంది అనుకున్న మ్యాచ్లో చిన్న చిన్న తప్పిదాలు చేసి ఓడిపోవడం.. తప్పకుండా ఓడిపోతుంది అనుకున్న మ్యాచ్ లో అద్భుతమైన ఆట తీరుతో గెలవడం. కేవలం పాకిస్తాన్క్రికెట్ జట్టుకు మాత్రమే సాధ్యమవుతుంది సాధరణంగా సొంత డబ్బా కొట్టుకోవడం అంటూ ఉంటారు కదా. ఇక ఇలాంటి విషయంలో ఎప్పుడు పాక్ ప్లేయర్లు ముందుంటారు. ఇక ఇటీవల ఇలాంటి సొంత డబ్బాతో సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎదుర్కొంటున్నారు పాకిస్తాన్ ప్లేయర్లు. పాకిస్తాన్ వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్ పై ఆ దేశ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రీది ప్రశంసలు కురిపించాడు. ఇలా ప్రశంసలు కురిపించడంలో తప్పేమీ లేదు. కానీ ఏకంగా మహమ్మద్ రిజ్వాన్ ను క్రికెట్ లెజెండ్ బ్రాడ్ మాన్ తో పోల్చాడు షాహిన్ అఫ్రీది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్స్ అఫ్రిదిని ఏకీపారేస్తున్నారు. జోక్ ఆఫ్ ది ఇయర్ అంటూ కొంతమంది సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మహమ్మద్ రిజ్వాన్ బ్రాడ్ మాన్ కాదు బ్రెడ్ మ్యాన్ అని ఇంకొంతమంది ట్రోల్స్ చేస్తున్నారు. రిజ్వాన్ ను బ్రాడ్మన్ తో పోల్చి ఆయన గౌరవాన్ని తగ్గించోద్దు అంటూ ఇంకొంతమంది కామెంట్ చేస్తున్నారు.

## ఛైర్మన్‌గా నర్సింగ్ యాదవ్

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) అథ్లెట్స్ కమిషన్ ఛైర్మన్‌గా కామన్వెల్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన మాజీ రెజ్లర్ నర్సింగ్ యాదవ్ ఎన్నికయ్యాడు. ఏడు స్థానాలకు ఎనిమిది అభ్యర్థులు బరిలో నిలువగా.. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఏడుగురు సభ్యులు ఎన్నికయ్యారు. సాహిల్(ఢిల్లీ), ఎఎస్ స్మిత(కేరళ), భారతీ భాఘే(యుపి), ఖుష్బూ ఎస్ పవార్(గుజరాత్), నిక్కి(హర్యానా), శ్వేతా దూబే(బెంగాల్) కమిషన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యుల కమిటీ ఛైర్మన్‌గా నర్సింగ్ యాదవ్‌ను ఎన్నుకుంది. ప్రతి ఫెడరేషన్‌లోనూ ఓ క్రీడాకారుడు తప్పనిసరిగా ఉండాలని గవర్నింగ్ బాడీ గతంలో నిబంధన విధించడంతో నర్సింగ్ యాదవ్ ఎన్నికల బరిలో నిలిచారు. నర్సింగ్ యాదవ్ 2016 రియో ఒలింపిక్స్‌కు ముందు గాయం కారణంగా క్వాలిఫికేషన్ పోటీలకు దూరం కాగా.. డబ్ల్యుఎఫ్ఐ అతడ్ని నేరుగా ఆ ఒలింపిక్స్‌కు ఎంపిక చేసింది. దీంతో స్టార్ రెజ్లర్ సుశీల్ కుమార్ అప్పట్లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఆ అప్పీల్‌ను తిరస్కరించడంతో రియో ఒలింపిక్స్‌లో పాల్గన్నాడు. ఆ తర్వాత డోప్‌టెస్ట్ పట్టుబడినా జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ(నాడా) క్లియరెన్స్ ఇచ్చింది.

# నాచారంలో అక్రమ నిర్మాణాల జోరు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ ఏసీపి గిరిరాజ్
- అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ మామూళ్లమత్తులో ఎసిపి
- విధి నిర్వహణలో పత్తాలేని సెక్షన్ ఆఫీసర్ రామచందర్

**నాచారం (జై భీమ్ న్యూస్)**
కాప్రా సర్కిల్ పరిధిలో నాచారం డివిజన్లో వి ఎస్ టి కాలనీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. సందట్లో సడే మీయలాగా టౌన్ ప్లానింగ్ ఏసిపి, మున్సిపల్ ఉన్నత అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పైరవీకారుల అండదండలతో అనుమతులు లేకుండానే దర్జాగా భవనాలు నిర్మిస్తున్నారు.కాప్రా సర్కిల్ పరిధిలో మల్లాపూర్, నాచారం డివిజన్లో వి ఎస్ టి కాలనీ, ఎఫ్సీఐ గోడౌన్ వెళ్లే దారిలో, మణిక్యం చౌరస్తా వద్ద అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నా లంచాలు తీసుకొని ఎసిపి గిరిరాజ్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడంటం లేదు.ప్రభుత్వం అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం సూచించినా అధికారులు మాత్రం లంచాల మత్తు వదలడం లేదు. అక్రమ కట్టడాలపై మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో నాచారం, మల్లాపూర్ మీర్పేట్ హెచ్బి కాలనీ చర్లపల్లి డివిజన్ ల పరిధిలో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి కనీసం నోటీసులు కూడా ఇవ్వడం లేదు అంటే అధికారులు ఎంత తీవ్రస్థాయిలో లంచాలు తీసుకున్నారు ఏసీబీ అధికారులకే తెలియాలి. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి, కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమ కట్టడాల గురించి సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వాన్నిబంధనలను బేఖాతరు చేస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

### అక్రమాలకు ఉన్నత అధికారులువత్తాసు



కాప్రా సర్కిల్ పరిధిలో నాచారం, మల్లాపూర్, మీర్పేట హెచ్.బి కాలనీ, చర్లపల్లి డివిజన్ పరిధిలో మున్సిపల్ ఉన్నత అధికారులు,టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. వీరికి కొందరు పైరవీకారులు వత్తాసు పలుకుతున్నారు. "మొదలు భవనం కట్టండి" ఆ తర్వాత మొత్తం మేము చూసుకుంటామంటూ యజమానులకు ఏసీపీ గిరిరాజ్ భరోసా ఇస్తున్నారు. పలువురు ఇళ్ల నిర్మాణానికి సరైన అనుమతులు తీసుకోవడం లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి కాప్రా సర్కిల్ ఏసిపి అవినీతి పై విచారణ చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# కార్పొరేట్లకు రెడ్ కార్పెట్, రైతులకు ముళ్ల తీగ - ఇదీ మోడీ స్టైల్

- ప్రధాని మోదీ ప్రభుత్వం రైతులతో యుద్ధం చేస్తుందా?
- రైతులు ఈ దేశానికి శత్రువులా?
- ఇది మనుషులు చేసే పనేనా?
- ప్రధాని మోదీ రైతుల కోసం ఏం చేశారు?

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
దేశంలోని కార్పొరేట్ వర్గాలకు 10 లక్షల కోట్లు, దేశ రైతులకు 3 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిన మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఢిల్లీకి బయలుదేరితే మోడీ ప్రభుత్వం రైతులకు ముళ్ల కంచెను నిర్మించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం రైతులతో యుద్ధం చేస్తుందా? రైతులు ఈ దేశానికి శత్రువులా? ఇది మనుషులు చేసే పనేనా?దేశ రాజధాని ఢిల్లీకి వెళ్తున్న వేలాది మంది రైతులను పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో నిలిపివేశారు. రైతులు ఢిల్లీకి రాకుండా రోడ్డుపై భారీ బారికేడ్లను నిర్మించారు. రైతుల రాకుండా పదునైన ఇనుప చువ్వలు నాటారు. రోడ్లకు ముళ్ల తీగతో కంచె వేశారు. క్రేన్‌ని ఉపయోగించి రోడ్డుకు అడ్డంగా పెద్ద సైజు కాంక్రీట్ దిమ్మెలు వేశారు. అది కూడా చాలదు అన్నట్టు రైతులతో పోరాటం చేయడానికి పారామిలటరీ ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సాయుధ పోలీసులను పెట్టారు. రైతులపై రబ్బరు బుల్లెట్లు, వాటర్ కెనాన్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఇది మాత్రమే కాదు, సరిహద్దు వద్ద భారీ ఆయుధ నిల్వలను సిద్ధంగా ఉంచారు.ప్రధాని మోదీ ప్రభుత్వం రైతులతో యుద్ధం చేస్తుందా? రైతులు ఈ దేశానికి శత్రువులా? ఇది మనుషులు చేసే పనేనా? మరి, ప్రధాని మోదీ రైతుల కోసం ఏం చేశారు?డిసెంబరు 2023లో, మోదీ ప్రభుత్వ ఉప ఆర్థిక మంత్రి రుణమాఫీకి సంబంధించిన లెక్కను ఇచ్చారు. ఆయన మీడియాకు విడుదల చేసిన లెక్కల ప్రకారం దేశంలోని రైతులకు 3 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశామని పేర్కొన్నారు. అయితే, ఈ రుణమాఫీలో మోదీ కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎక్కువ. ఇంకా, లబ్ధిదారుల జాబితాలో పెద్ద రైతులు, కార్పొరేట్ రైతులు, మధ్యస్థ రైతులు, చిన్న మరియు సూక్ష్మ రైతులు - అందరూ ఉన్నారు.అదే సమయంలో



దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలకు కేంద్ర ప్రభుత్వం రూ.10.42 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఆ బడా వ్యాపారవేత్తల సంఖ్య ఆరువేలు మాత్రమే. అయితే, దేశ జనాభాలో రైతులు 60 శాతం మంది రైతుల రుణాలను కేవలం 3 లక్షల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రైతుల డిమాండ్లలో ఒకటైన రుణమాఫీ గురించి.. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని, ఆర్థిక పరిస్థితి క్షీణిస్తుంది, దేశాభివృద్ధికి బిస్కెట్లు తిన్న మోడీ భక్తులు, జర్నలిస్టులు రెడీమేడ్ సమాధానం ఇస్తారు. కాబట్టి, కార్పొరేట్ గ్రూపులకు రుణమాఫీ చేయడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతినదా? దేశంలోని పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ఏటా ఇచ్చే రుణాలు దాదాపు 140 లక్షల కోట్ల రూపాయలు. అందులో 80 లక్షల కోట్ల రూపాయలు 6000 మంది బడా వ్యాపారవేత్తల లబ్ధిదారులు. అంటే అదానీ-అంబానీల వంటి కార్పొరేట్ వంశాలు. 2020లో ప్రధాని మోదీ రైతులకు రుణమాఫీ చేస్తామని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కోసం స్వామినాథన్ కమిషన్ నివేదికను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు గడిచినా మోదీ హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు ఆయన వాగ్దానాన్ని ఉల్లంఘించడాన్ని వ్యతిరేకిస్తూ అన్నదాతలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇది రైతుల న్యాయమైన నిరసన. అన్నం తినే మనుషులు తప్పక మద్దతు ఇవ్వాల్సిన నిరసన.దురదృష్టవశాత్తు, దేశం మొత్తం నిశ్శబ్దంగా మారింది. మరికొంద మీడియా మోడీని కాలక్షేపం చేయడానికి వక్రీకరించిన వార్తలను ప్రచురించడంలో బిజీగా ఉంది. కానీ ఈ దేశం మోడీని కాదని చెప్పడానికి మనుషులు ఆడాల్సింది ఆడుతున్నారు. దేశం అప్రమత్తమైంది. గతంలో ఢిల్లీలో భారతరత్న అవార్డు కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామినాథన్ మాట్లాడుతూ.. ఈరోజు పంజాబ్ రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్నారు. వాటిని ఆపడానికి బారికేడ్ గోడలు నిర్మించబడ్డాయి, వారిని నింపడానికి జైళ్లు సిద్ధం చేయబడ్డాయి. వారు రైతులు, నేరస్థులు కాదు. భారతదేశంలోని ప్రముఖ శాస్త్రవేత్తలైన మీ అందరినీ నేను అభ్యర్థిస్తున్నాను, మనం మన అన్నదాతలతో మాట్లాడాలి, వారిని నేరస్తులుగా చూడలేము. మనం పరిష్కారాలు వెతకాలి. దయచేసి ఇది నా అభ్యర్థన, మేము స్వామినాథన్‌ను కొనసాగించాలనుకుంటే మరియు గౌరవించాలనుకుంటే, మేము రైతులను మాతో తీసుకెళ్లాలి, ”అని స్వామినాథన్ కుమార్తె, ఆర్థికవేత్త డా. మధుర స్వామినాథన్ దేశంలోని ప్రముఖులను ఆలోచనాపరులకు విజ్ఞప్తి చేశారు. ఆమె మాటలు సముచితమైనవి మరియు సమయానుకూలమైనవి. మోదీలో మానవత్వం ఉంటే డా. మధుర స్వామినాథన్‌ని వినండి. దేశమంటే మట్టి కాదనీ, ప్రజలనీ తెలుసుకుందాం.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా


# ఎమోషనల్ కామెంట్స్ చేసిన ఇలియానా



**జై భీమ్ న్యూస్ ,సినిమా:**

తెలుగు ప్రేక్షకులకు ఇలియానా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాసు సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన ఈ ముద్దుగుమ్మ పోకిరి సినిమాతో స్టార్ హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకుంది.పోకిరిసినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకి వరుస సినిమాల్లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. అలా ఇప్పటివరకు టాలీవుడ్ లో ఉన్న దాదాపుగా అందరూ స్టార్ హీరోలు సరసన నటించింది. ఈ నేపథ్యంలోనే కెరియర్ సాఫీగా సాగుతున్న సమయంలో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. అలా టాలీవుడ్ ని విడిచి వెళ్లడంతో ఇలియానా కెరియర్ డౌన్ అయిపోయింది.ఇకపోతే ఇలియానా కంటే ముందు వచ్చిన త్రిష శ్రేయా వంటి స్టార్ హీరోయిన్లు ఎప్పటికీ హీరోయిన్లుగా రాణిస్తున్నారు. కానీ ఇలియానా మాత్రం టాలీవుడ్ ని వదిలి బాలీవుడ్ కి వెళ్లడంతో టాలీవుడ్ లో తన క్రేజ్ మొత్తం పడిపోయింది. అంతేకాదు అప్పట్లో ఇలియానాకి సంబంధించిన ప్రేమ వ్యవహారాలు టాలీవుడ్ ని ఒక ఊపు ఊపేసాయి. బ్రేకప్ ల వల్ల ఎంతో కృంగిపోయిన ఇలియానా ఒక ఆస్ట్రేలియన్ ఫోటోగ్రాఫర్ ని ప్రేమించింది కొంతకాలం కలిసే ఉన్నప్పటికీ ఇద్దరికీ బ్రేకప్ కావడంతో డిప్రెషన్ లోకి వెళ్లిన ఇలియానా తిరిగి కోలుకొని మరొక వ్యక్తిని ప్రేమించి ఒక బిడ్డకు తల్లి కూడా అయింది. ప్రస్తుతం తన భర్త కొడుకుతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం కొడుకు, భర్తతో హ్యాపీగా ఉన్న సమయంలో ఇలియానా చేసిన ఎమోషనల్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇలియానా అప్పుడప్పుడూ ఆఫర్స్ అందుకుంటూ సినిమాల్లో నటిస్తోంది. ఇలియానా నటించిన లేటెస్ట్ మూవీ దో ఔర్ దో ప్యార్ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇలియానా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ ఇంటర్వ్యూలో ఇలియానా చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# అందుకే సూపర్ సక్సెస్ అవుతున్నాయ్



**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

ఇటీవల కాలంలో సినీ ప్రేక్షకుల పంథా పూర్తిగా మారిపోయింది. ఒకప్పటిలా కమర్షియల్ సినిమాలను ఆదరించడం ఎప్పుడో మరిచిపోయారు ప్రేక్షకులు. ఈ క్రమంలోనే సరికొత్త కథలను ఇక ఆదరించి సూపర్ సక్సెస్ లు అందించడం చేస్తున్నాము అన్న విషయం తెలిసిందే. ఒకప్పుడైతే నాలుగు పాటలు మూడు ఫైట్లు రెండు ఎమోషన్స్ సీన్స్ ఉన్నాయి అంటే చాలు సినిమా హిట్ అవుతుంది అనుకునేవారు ఇక సినిమాలో స్టార్ హీరో హీరోయిన్లు ఉంటే చాలు కదా బలంగా లేకపోయినా హిట్టైనా సినిమాలు చాలానే ఉన్నాయి.కానీ ఇప్పుడు అలా కాదు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎంతటి స్టార్ హీరో హీరోయిన్ సినిమాలో నటించినప్పటికీ.. కథ బాలేదు అంటే సినిమాను అదర్ ఫ్లాప్ చేసేస్తూ ఉన్నారు ప్రేక్షకులు. ఇక వందల కోట్ల బడ్జెట్లో తెరకేక్కుతున్న సినిమాలు ప్రస్తుతం చివరికి ఫ్లాప్ గా మిగిలిపోతూ ఉండడం కూడా నేటి రోజుల్లో చూస్తూ ఉన్నాం. అయితే ఈ మధ్యకాలంలో అటు మలయాళ సినిమాలు అక్కడి ఇండస్ట్రీలో మాత్రమే కాదు మిగతా భాషల్లో కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటూ సూపర్ హిట్ గా నిలుస్తూ ఉన్నాయ్ అన్న విషయం తెలిసిందే. అయితే ఇలా ఇటీవల కాలంలో మలయాళ సినిమాలు కేవలం సొంత భాషలోనే కాదు వివిధ భాషల్లో సూపర్ హిట్ కావడానికి గల కారణం ఏంటి అన్న విషయాన్ని నటుడు పహాద్ ఫాసిల్ చెప్పుకొచ్చాడు. ఈ సక్సెస్ కు కారణం భిన్నమైన కంటెంట్ మాత్రమే అంటూ చెప్పుకొచ్చాడు. కొత్త కథలను చూసేందుకు ప్రజలు థియేటర్లకు వస్తున్నారు అంటూ ఫహద్ తెలిపారు.

# హైప్ మాములుగా పెంచట్లేదుగా?

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

3 దశాబ్దాలా క్రితం స్టార్ హీరోల సిని మాల షూటింగ్ మొత్తం నెలరోజుల్లో పూర్తైన సందర్భాలు కూడా చాలానే ఉన్నా యి. అయితే ఇప్పుడు మాత్రం ఒక్కో సినిమా ఖచ్చితంగా రెండు నుంచి మూడేళ్ల పాటు షూటింగ్ జరుపుకుంటోంది. మెగా స్టార్ చిరంజీవి మల్లిడి వశిష్ట కాంబినేషన్ లో తెరకెక్కుతున్న విశ్వంభర సినిమాకు ఇంటర్వెల్ సీక్వెన్స్ కీలకం కాగా ఇంటర్వెల్ లో వచ్చే ఫైట్ సీన్ కోసం ఏకంగా 26 రోజుల సమయం పట్టిందని సమాచారం తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోని బెస్ట్ ఫైట్ సీన్లలో ఈ సీన్ ఒకటిగా నిలుస్తుందని సమాచారం తెలుస్తుంది.హైదరాబాద్ శివార్లలోని భారీ సెట్ లో ఈ ఫైట్ సీన్ షూటింగ్ జరగగా ఈ ఫైట్ సీన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేసే ఫైట్ సీన్ అవుతుందని మూవీ టీం వారి నుంచి ఇంకా అలాగే ఫ్యాన్స్ నుంచి కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. యూవీ క్రియేషన్స్ నిర్మాతలు ఈ మూవీని పాన్ ఇండియా లెవెల్ లో భారీ స్థాయిలో నిర్మిస్తుండటం గమనార్హం. ఈ సినిమాలో దొరబాబు అనే రోల్ లో మెగాస్టార్చిరంజీవి కనిపించను న్నారు. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాకు ఏకంగా 60 కోట్ల రూపాయల రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. సీనియర్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. చిరంజీవి కీరవాణి కాంబినేషన్ లో చాలా సంవత్సరాల తర్వాత సినిమా తెరకె క్కుతుండటంతో మెగాస్టార్ ఫ్యాన్స్ ఎంత గానో సంతోషిస్తున్నారు.



2025 సంవత్స రం సంక్రాంతి పండుగ కానుకగా ఈ మూవీ రిలీజ్ అవుతుండటం గమనార్హం. చిరంజీవి విశ్వంభర సినిమా విడుదలైన తర్వాత కొత్త సినిమాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ విశ్వంభర సినిమా పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కానుంది. విశ్వంభర సినిమా కథ, కథనం చాలా కొత్తగా ఉంటాయని తెలుస్తోంది.

# దానిలో ఇంత మీనింగ్ ఉందా..?

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

తెలుగు సినీ పరిశ్రమలో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ నటిగా పేరు తెచ్చుకున్న వారిలో ఫరియా అబ్దుల్లా ఒకరు. ఈమె నవీన్ పోలిశెట్టి హీరోగా ప్రియదర్శి , రాహుల్ రామకృష్ణ కీలక పాత్రలలో అనుదీప్ కేవీ దర్శకత్వంలో రూపొందిన జాతి రత్నాలు సినిమాలో నవీన్ పోలిశెట్టి కి జంటగా నటించి మంచి గుర్తింపును సంపాదించుకుంది.ఈ సినిమాలో చిట్టి పాత్రలో నటించిన ఈమె తన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత ఈమెకు తెలుగులో పర్వాలేదు అనే స్థాయి క్రేజ్ ఉన్న ఎన్నో సినిమాలలో అవకాశాలు దక్కాయి. అందులో భాగంగా ఇప్పటికే చాలా సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ను టాలీవుడ్ ఇండస్ట్రీ లో దక్కించుకుంది. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ బ్యూటీఅల్లరి నరేష్ హీరోగా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ మూవీ మరికొన్ని రోజుల్లోనే విడుదల కాబోతోంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఈ బ్యూటీ వరుస ఇంటర్వ్యూలలో , టీవీ షో లలో పాల్గొంటూ ఈ సినిమాను ఫుల్ గా ప్రమోట్ చేస్తూ వస్తుంది. అందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పరియా తన టాటూ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది. ఫరియా కాలుకు చెట్టు వేల లాంటి సింబల్ తో ఓ టాటూ ఉంది. దాని గురించి ఈమె వివరిస్తూ ... పేర్లు ఎంత స్ట్రాంగ్ గా ఉంటే మనం అంతా ఎత్తుకు ఎదగగలం.



# టిల్లు మరోసారి డైరెక్టర్ మారనున్నాడా..

**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన యువ హీరోలలో ఒకరు అయినటు వంటి సిద్దు జొన్నలగడ్డ కెరియర్ ప్రారం భంలో చాలా సినిమాల్లో హీరోగా నటించి నప్పటికీ వాటి ద్వారా ఈయనకు భారీ స్థాయిలో గుర్తింపు లభించలేదు. అలాంటి సమయం లోనే ఈయన విమల్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన డిజె టిల్లు అనే సినిమాలో హీరోగా నటించాడు. ఈ మూవీ అద్భుతమైన విజయం అందుకుంది. ఈ సినిమాతో ఒక్క సారిగా ఈ నటుడి క్రేజ్ తెలుగు లో భారీగా పెరిగిపోయింది. ఇందులో నేహ శెట్టి హీరోయిన్గా నటిం చింది. ఇకపోతే ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ మూవీకి కొనసాగింపుగా టిల్లు స్క్వేర్ అనే మూవీని అనౌన్స్ చేశారు. దానితో ఈ సినిమాకు కూడా విమల్ కృష్ణ అనే దర్శకత్వం



వహిస్తాడు అని అంతా భావించారు. కానీ చివరకు సీన్ రివర్స్ అయ్యింది. టిల్లు స్క్వేర్ మూవీకి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించాడు. ఈ మూవీ కొన్ని రోజుల క్రితమే థియేటర్ లలో విడుదల అయింది. అనుపమ పరమేశ్వరం ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ సాలిడ్ విజయాన్ని అందుకొని 100 కోట్లకు పైగా కలెక్షన్ లను కొల్లగొట్టింది. ఈ సినిమాకు కొనసాగింపుగా తాజాగా టిల్లు క్యూబ్ అనే మూవీ చేశారు. ఇక దీనికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తాడు అని అంతా అనుకు న్నారు. కానీ టిల్లు క్యూబ్ మూవీ కి మ్యాడ్ సినిమాకు దర్శకత్వం వహించినటువంటి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించే అవకాశం ఉంది అని ప్రస్తుతం ఈయన ఇందుకోసం ఈ దర్శకుడు వర్క్ చేస్తున్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. మరి ఇది ఎంత వరకు నిజమో తెలియాలి అంటే చిత్ర బృందం అఫీషియల్ అనౌన్మెంట్ ఇచ్చేవరకు వేచి చూడాల్సిందే.

# పాలిక్ శ్రీను దర్శకత్వంలో నయా సినిమా


**జై భీమ్ న్యూస్ ,సినిమా :**

ఐఐటి కృష్ణమూర్తి ఫేమ్ పృథ్వీ హీరోగా, రూపాలి, అంబిక హీరోయిన్లుగా రచిత్ శివ, ఆర్.ఆర్.క్రియేషన్స్ అండ్ పాలిక్ స్టుడియోస్ పతాకాలపై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం.3 చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని దుర్గం రాజేష్, రావుల రమేష్, టి.ఎస్.రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం పాలిక్ శ్రీను. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ హీరో, హీరోయిన్లపై క్లాప్ కొట్టి టీమ్ను అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ,'ఈ చిత్రంలో నేను ఓ ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నా. లవ్ అండ్ సెంటిమెంట్ ఎమోషనల్ కామెడీ మూవీ. ఇది గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న చిత్రం' అని తెలిపారు. 'ఈ చిత్రాన్ని పెద్ద ఎత్తున్న నిర్మించడానికి రావుల రమేష్, టి.ఎస్.రాజులతో కలిసి ముందుకు వచ్చాం. హీరో పృథ్వీని తెలంగాణ నుంచి, హీరోయిన్లను బాలీవుడ్ నుంచి, మళయాలం నుంచి అనిరుధ్ని విలన్గా.. ఇలా అన్ని ప్రాంతాల నుంచి ఆర్టిస్టులను తీసుకుని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం' అని నిర్మాత దుర్గం రాజేష్ చెప్పారు. నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ,' ఇటీవలే కాలకేయ ప్రభాకర్తో కలిసి 'రౌద్రరూపాయ నమ:' చిత్రాన్ని విడుదల చేశాం. ఆ చిత్రానికి మంచి పేరు వచ్చింది. ఈ చిత్రానికి ఎక్కువ థియేటర్లు లభిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. 'నా మిత్రుడు ఎస్.ఆర్.పి. కథతో ఈ సినిమా చేస్తున్నాం. పాటలు బాగా వచ్చాయి. వచ్చే నెల 25 నుంచి సెట్స్ మీదకు వెళుతుంది. ఐదు షెడ్యూల్స్లో సినిమాని పూర్తి చేసి దీపావళికి సినిమాని విడుదల చేస్తున్నాం' అని దర్శకుడు పాలిక్ చెప్పారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
శుక్రవారం 26- 04- 2024


# కీరదోస ఎక్కువగా తింటే కలిగే నష్టాలు..!



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
మన చుట్టూ దొరికేటువంటి పండ్లు , కాయగూరలలో మనకు తెలియని ఎన్నో లాభాలు ఉంటాయి. ముఖ్యంగా కీరదోస గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండరు. ఈ కీరదోషలో ఎక్కువగా విటమిన్ కె, సీ , పొటాషియం కాపర్ వంటిది ఉంటాయి.సాధారణ రోజులలో కంటే వేసవికాలంలో కీరదోషని తినడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ ఎండని తట్టుకొని 90% పైగా మన శరీరంలో నీటిని ఉంచేలా సహాయపడతాయి. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ కూడా అవ్వదు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కూడా కీరదోష చాలా సహాయ పడుతుంది. కానీ కీరదోషను ఎక్కువగా తిన్నా కూడా చాలా నష్టాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు. దోసకాయలలో పొటాషియం చాలా ఎక్కువగానే లభిస్తుంది. ఇది రక్తపోటు నియంత్రణించడానికి కూడా ఉపయోగప డుతుంది. అయితే వీటిని ఎక్కువగా తినడం వల్ల హైపర్ కలేమియా వంటి అనారోగ్య సమస్యలు చుట్టూ ముడుతా యట. ఇది ఎక్కువగా కిడ్నీల పైన తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని తెలుపుతున్నారు. అలాగే కాళ్లు తిమ్మిర్లు పట్టడం గ్యాస్ వంటి సమస్యలు కూడా ఎక్కువ అవుతాయి. దోసకాయ ఆహారం తినకుండా తింటే మలబద్ధక బారిన పడతారట. ఎందుకంటే ఇది సులభంగా జీర్ణం అవ్వదని తెలుపుతున్నారు. నీరు అధికంగా ఉండే దోసకాయ శరీరాన్ని డిహైడ్రేట్ చేస్తోంది. దోసకాయలో ఉండే గింజలలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీనిని అధికంగా తినడం వల్ల డిహైడ్రేషన్ బారిన కూడా పడతారట. దోసకాయ ఎక్కువగా చల్లదనాన్ని కలిగి ఉంటుంది. దీని వల్ల జలుబు గొంతు నొప్పి దగ్గు వంటివి కనిపిస్తాయి. దోసకాయని ఎక్కువగా తినడం వల్ల గర్భిణీ స్త్రీలకు చాలా సమస్యలు ఎదురవుతా యట. ఇందులో ఉండే నీరు తరచూ మూత్రవిసర్జన సమస్యకు దారితీస్తాయి. అంతేకాకుండా అజీర్ణాన్ని కూడా పెంచడంతోపాటు తల్లి బిడ్డ ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావాన్ని కూడా చూపుతుంది. అందుకే దోసకాయను ఒక మోస్తారు తినడం చాలా మంచిది.

# పానీపూరీ: ప్రాణాలకే ప్రమాదమాట?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
పానీపూరీ ఎంత రుచిగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ దీనిని ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు.అయితే నేటి కాలంలో చాలా మంది వ్యాపారులు స్వలాభం కోసం అన్నింటిని కల్తీ చేస్తున్నారు.చాలా సార్లు పానీపూరీ విషయంలో కూడా ఇలాంటి ఘోరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పానీపూరీని తయారు చేసే వారు నకిలీ మసాలాలను వాడుతున్నారని అలాగే పానీపూరీలో వేసే నీరు కూడా మురికి నీరు అని కలుషితమైన నీటిని పానీపూరీలో ఉపయోగిస్తున్నారని అలాగే పూరీ తయారీకి వాడే పిండిని కాళ్లతో తొక్కి తయారు చేస్తున్నారని ఇలా చాలా రకాల విషయాలు కూడా మనకు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చాయి. పైగా వీటికి సంబంధించిన వార్తలను ఫోటోలు, వీడియోల రూపంలో ఇప్పటికి మనం సోషల్ మీడియాలో చాలా చూస్తూనే ఉన్నాం.అలాగే పానీపూరీకి సంబంధించిన మరో దారుణమైన విషయం ఒకటి వెలుగులోకి వచ్చింది.ఈ పానీపూరీ నీళ్లల్లో యాసిడ్ కలిపి అమ్ముతున్నారని తాజాగా వెలుగులోకి వచ్చింది.ఎందుకంటే ఆ నీటిలో యాసిడ్ కలపడం వల్ల పానీపూరీ రుచి పెరుగుతుందని దీంతో తరుచూ ప్రజలు పానీపూరీని తినడానికి తమ్మ వద్దకే వస్తారు అనే దురుద్దేశంతో వ్యాపారులు ఇలా దారుణాలు చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఇంకా అలాగే మనం తినే పానీపూరీ నీటిలో యాసిడ్ కలిపారా లేదా అనే విషయాన్ని కూడా చాలా సులభంగా గుర్తించవచ్చని వారు నిపుణులు చెబుతున్నారు. పానీపూరీలో నీటి రంగు అనేది చాలా తేలికగా మారితే వారు నీటిలో యాసిడ్ కలపారని అర్థం. ఇంకా అలాగే స్టీల్ ప్లేట్ లో గనుక పానీపూరీని ఇస్తే ప్లేట్ పై తెల్లటి గుర్తులు కూడా ఏర్పడతాయి. దీనిని బట్టి కూడా నీటిలో యాసిడ్ కలపారని మనం పూర్తిగా అర్థం చేసుకోవచ్చు.ఇంకా అంతేకాకుండా యాసిడ్ కలిపిన పానీపూరీని తినప్పుడు మన దంతాలపై ఒకలాంటి పొర కూడా ఏర్పడుతుంది. ఇంకా అలాగే గొంతులో చికాకు, మంట, కడుపులో నొప్పి వంటి సమస్యలు కూడా మనకు తలెత్తుతాయి.కాబట్టి ఇటువంటి లక్షణాలను ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రజలను కూడా అప్రమత్తం చేయడం మంచిది. వీటితో పాటు ఎక్కడపడితే అక్కడ ఇటువంటి చిరుతిళ్లను తీసుకోవడం మంచిది కాదని ఇలాంటి నాణ్యతలేని చిరుతిళ్లను తీసుకోవడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు

# తెల్ల రక్తకణాలను పెంచే వెలగపండు..!



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**
భారతీయులకు వెలగపండు అంటే తెలియని వారంటూ ఎవరూ ఉండరు. ముఖ్యంగా వినాయకుడికి ఇష్టమైన పండుగా వీటిని మనం పెడుతూ ఉంటాము. ఇందులో ఉండే విటమిన్-జ పుష్కలంగా ఉంటుంది.ముఖ్యంగా ఇమ్యూనిటీ బూస్ట్ కూడా పెంచేలా చేస్తుంది. ఇది ఆరోగ్యాన్ని కూడా కాపాడేలా చేస్తాయి. ఇందులో ఉండేటువంటి ఖనిజాలు, పొటాషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి. అలాగే కాల్షియం కూడా ఎముకలో ఆరోగ్యంగా ఉండేలా సహాయపడతాయి. అందుకే వెలగపండుని కనీసం నెలలో ఒకసారైనా తినాలని నిపుణులు తెలియజేస్తూ ఉంటారు.వెలగ పండులో ఉండే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనం జీర్ణ వ్యవస్థను మంచిగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా ఇందులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. పెద్దపేగు ఆరోగ్యంగా ఉండేలా వెలగపండు సహాయపడుతుంది.వెలగపండు తినడం వల్ల మలబద్ధ సమస్య కూడా తగ్గిస్తుంది. ఇందులో ఫైబర్ కంటెంట్ కూడా ఎక్కువగా ఉండటంవల్ల ట్యానీన్స్ మలబద్ధక పేగు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందట.వెలగ పండుని డైట్ లో చేర్చుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గవచ్చు. ఎందుకంటే ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి.. ఫైబర్ కంటెంట్ మాత్రమే కాస్త ఎక్కువగా ఉంటుంది. వెలగపండులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్ ఫ్రీ రాడికల్ సమస్యల నుంచి కూడా కాపాడుతాయి. అలాగే ముఖం పైన ఉండేటువంటి వృద్ధాప్య ఛాయలు కూడా రానివ్వకుండా చేస్తుంది. వెలగ పండులో ఇమ్యూనిటీ పెంచేటువంటి గుణాలు చాలా ఎక్కువగానే ఉంటాయి. రక్తంలో ఉండేటువంటి ఉండేటువంటి తెల్ల రక్త కణాలను పెంచడానికి ఈ వెలగపండు చాలా ఉపయోగపడుతుంది. ఈ తెల్ల రక్త కణాలు మన శరీరం ఇన్ఫెక్షన్ బారిన పడకుండా కాపాడుతూ ఉంటాయి. వెలగపండులో పొటాషియం ఉండడం వల్ల ఇది గుండె ఆరోగ్యాంగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. అలాగే అధిక బీపీ తో ఎవరైనా ఇబ్బంది పడుతూ ఉంటే నెలలో ఒకసారైనా సరే ఈ వెలగ పండుని తినడం మంచిది. ఈ పండుని ఎలాగైనా సరే మనం తినవచ్చు.

# థైరాయిడ్ తగ్గాలంటే..?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
థైరాయిడ్ సమస్యకు బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుపచ్చటి కూరగాయలతో చేసిన జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే.. ఖచ్చితంగా మంచి ఉపశమనం లభిస్తుంది.ఎందుకంటే పచ్చటి ఆకు కూరల రసంలో వైద్యం చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయి.దీంతో పాటు దోసకాయ లేదా నిమ్మరసం కూడా తాగొచ్చు. బాదం పాలు శరీరంలో మంటను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. పాలు లేదా పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు బాదం పాలు తాగవచ్చు. స్మూతీస్ కాకుండా, మీరు టీ, కాఫీ, బాదం పాలను తాగితే మంచిది.అలాగే అశ్వగంధ, శతావరి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో ఈ రెండు మూలికలతో చేసిన టీని చేర్చుకోవటం మంచిది. కావాలంటే మీరు గ్రీన్ టీ కూడా తాగవచ్చు. మీరు ఖాళీ కడుపుతో హెర్బల్ టీ తాగితే మీరు ప్రయోజనాలను పొందుతారు.రోజువారీ ఆహారంలో మజ్జిగను తప్పని సరిగా చేర్చుకోవటం కూడా థైరాయిడ్ బాధితులకు మంచి ఫలితాలు ఇస్తుంది. . మజ్జిగ గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హైపోథైరాయిడిజంలో మంటను తగ్గిస్తుంది. ఎందుకంటే మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి.పాలు, పసుపు కలిపి తాగటం థైరాయిడ్ బాధితులకు మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అంతేకాకుండా, పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ డ్రింక్ పోషక విలువలను పెంచుతుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది.ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి బాగా కలుపుకుని తాగాలి. ఆల్కలీన్ స్వభావం కలిగిన ఈ పానీయం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అలాగే మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్రావాన్ని కూడా నియంత్రిస్తుంది.థైరాయిడ్ బాధితులకు క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం మంచిది. మజ్జిగలో ఫైటోన్యూట్రియెంట్స్, లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.

# లివర్ జబ్బు ఈజీగా తగ్గాలంటే..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
కాలేయం మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఇది మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తుంది. హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో, శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేయడంలో ఇలా అనేక రకాల విధులను కాలేయం నిర్వర్తిస్తుంది. నేటి కాలంలో ఆహారపు అలవాట్ల కారణంగా మనలో చాలా మంది ఫ్యాటీ లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. అధిక బరువు, జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది.అయితే తగిన ఆహారాలను తీసుకుంటూ జీవనశైలిలో మార్పు చేసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతో సహాయపడుతుంది. కాలేయాన్ని సంరక్షించే ఎంజైమ్ లు వెల్లుల్లిలో ఎక్కువగా ఉంటాయి. అలాగే ఆకుపచ్చ కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి కాలేయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే విటమిన్ సి ఎక్కువగా ఉండే సిట్రస్ జాతి పండ్లను తీసుకోవాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉత్తమంగా పని చేస్తాయి.నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి కాఫీ ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ తో పాటు పాలీఫినాల్స్, కెఫిన్, మిథైల్క్సాంథైన్, లిపిడ్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. కాలేయంలో చేరిన కొవ్వును తొలగించడంలో కాఫీ మనకు ఎంతో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాలేయ ఆరోగ్యానికి కాఫీ మేలు చేసేదే అయినప్పటికి దీనిని తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవాలి. రోజుకు 2 నుండి 3 కప్పుల కాఫీని మాత్రమే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న ప్పుడు మనలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. పొట్టలో కుడివైపున నొప్పి, కళ్లు మరియు చర్మం పసుపు రంగులో మారడం, దురద, కడుపులో వాపు, పాదాలల్లో నీళ్లు చేరడం, మూత్రం పసుపు రంగులో రావడం, అలస ట, వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలు మనలో కనిపిస్తాయి. ఈ లక్షణాలు మనలో కనిపించిన వెంటనే వైద్యున్ని సంప్రదించడం చాలా అవసరం.

